PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jam[illegible]ryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు

సంపుటి : 77 సంచిక :21 26.5.2006 శుక్రవారం 12పేజీలు విడిప్రతి: రూ.3.00

డి.ఆర్.ఉత్తమ్ [illegible]

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, [illegible] కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు [illegible] అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే మీ డి.ఆర్.ఉత్తమ్ ★ ★ ★ హోటల్

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317[illegible] Lines

కెసిఆర్‌కు కష్టాలు!

ముసలం ముంచెత్తబోయే ముంపుండే పరిస్థితిలో పడిపోయింది తెలంగాణా రాష్ట్ర సమితి. ఆ పార్టీ పుట్టుక ఏ దుర్ముహూర్తంలో జరిగిందో తెలియదు కానీ, పట్టుమని పది రోజులు కూడా



ప్రశాంతంగా కాలం వెళ్లదీసే యోగం వ్రాసి పెట్టలేదు దానికి. అప్పటికీ అధినేత కెసిఆర్ రుద్రయాగాలు, సుదర్శన యజ్ఞాలు చేయిస్తూనే వుంటాడు. ఆ యజ్ఞ గుండాల నుంచి వచ్చే పొగకు ఇల్లు పొగ చూరిపోవడం తప్ప, ఆ పార్టీ నుదుటి రాత మాత్రం మారడం లేదు. అయితే, ఇప్పటి వరకు ఎదుర్కొన్న సవాళ్లు, సంక్షోభాలు ఒక ఎత్తు. ఇప్పుడు నడుస్తున్న కల్లోలం ఒకటే ఒక ఎత్తు.

టిఆర్‌ఎస్ ఉనికికి, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు ముడిపడి వుంది. అందు కోసమే పుట్టిన పార్టీ కదా మరి. ఈ మే నెలలో ఏదో అద్భుతం జరిగి పోబోతుంది, తెలంగాణా విషయంలో యుపిఏ మంత్రుల కమిటీ కానీ, సోనియమ్మ కానీ ఏదో ఒక ప్రకటన చేస్తారు అని విస్తృతంగా ప్రచారం చేసుకున్నాడు కెసిఆర్. రెండేళ్ల నుంచి ఢిల్లీలో, కాంగ్రెస్ పెద్దలతో భుజాలు, భుజాలు వ్రాసుకుంటూ తిరుగుతున్నారాయన. అయినా, వారి బుద్ధి తీరు ఎట్లా వుంటుందో అర్థం చేసుకోలేక పోవడం ఆయన తప్పిదాన్నిటిలోకి ప్రధానమైనది. ఎన్నియో యుద్ధముల ఆరితేరిన ప్రణబ్ ముఖర్జీ ఆయన ఆశల మీద బిందెడు నీళ్లు క్రుమ్మరించాడు. ఏడాదిగా జరగని సబ్ కమిటీ సమావేశం మాత్రం జరిపి, ఏ చర్చా జరపకుండా వాయిదా వేసి పారేశాడు. ఇక మళ్లీ ఆ సమావేశం ఎప్పుడు జరుగుతుందో బ్రహ్మదేముడికి కూడా తెలియదు.

ఏ సమస్యనైనా నాన్చి, నాన్చి నెలలు, సంవత్సరాలు దాటవేసే విద్యను

> **సోనియాగాంధీ మౌనవ్రతంతో టిఆర్ఎస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక చందంలా వుంది.**

పివి నరసింహారావు దగ్గర నేర్చుకున్న ఘనాపాటి సోనియమ్మ. ఆమెకు టిఆర్ఎస్ మద్దతు కావాలి; వారిని వదలుకోవడం ఇష్టం లేదు. అట్లని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు, ముఖ్యమంత్రి వైఎస్‌ల సమ్మతి లేకుండా, తెలంగాణా కోరిక తీర్చే వుద్దేశం ఆమెలో ఎంతమాత్రం లేదు. ఆమె స్థానంలో ఎవరు వున్నా చేసే పని అదే. ముఖ్యమంత్రి వైఎస్, ప్రత్యేక తెలంగాణాకు ససేమిరా ఒప్పుకోడు గాక ఒప్పుకోడు. దానితో మే నెల గడిచి పోతుందే తప్ప, సోనియమ్మ నుంచి స్పందన లేదు.

బుధవారం రోజు ఆమె నుంచి పిలుపు వస్తుందని; కాళ్లకు మొక్కి అయినా సరే ఆమె నోటి నుంచి ఏదో ఒక సానుకూల ప్రకటన చేయించాలని తహ తహలాడాడు కెసిఆర్. కానీ జన్‌పథ్ వీధిలోని పదో ఇంటి నుంచి ఉలుకు పలుకు లేదు. క్షణమొక యుగంగా రోజంతా ఎదురు చూసి ఆయన కళ్లు కాయలు కాచి పోయాయి.

తరువ 6వ పేజీలో

రమణాచారి అలిగాడా?

సమాచార శాఖ కమిషనర్ రమణాచారి నాలుగు నెలల సెలవుపై అమెరికా వెళ్లడం వెనుక పెద్ద కథే నడిచినట్లుంది. ముఖ్యమంత్రి అతి సన్నిహితులైన అధికారులలో రమణాచారి ఒకరు. అందువల్లనే ఆయనకా బాధ్యత అప్పచెప్పారు. దాన్ని ఇప్పటివరకు ముఖ్యమంత్రి మనసు మెచ్చే విధంగా నెట్టుకుని వస్తున్నారాయన. అయితే ఇటీవల కొంత కాలంగా ఆయనకు, సిఎం పేషీ కార్యదర్శి భానుకు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అప్పటి నుంచి ఆయన మీద ఒత్తిడి అధికమై పోయింది. దానితో తనను బదలీ చేయమని కోరాడట రమణాచారి. కానీ ముఖ్యమంత్రి ఏ నిర్ణయమూ తీసుకోలేదు. నెలల తరబడి మంచి పోస్టింగ్‌తో బదలీ కోసం ఎదురు

తరువ 6వ పేజీలో

ముఖ్యమంత్రికి తలనొప్పి

ఇరిగేషన్ శాఖ నుంచి ప్రిన్సిపల్ కార్యదర్శి సివిఎస్‌కె శర్మ బదలీ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్నో రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నది. శర్మ స్థానంలో ఆయన స్థాయి కల్గిన మరొక ప్రిన్సిపల్ కార్యదర్శిని నియమించి వుంటే ఇంత పేచీ వచ్చేది కాదు. కానీ ఆయనకు బదలుగా ఒకరికి ముగ్గురిని నియమించాలన్న సలహా ఎవరిదో కానీ, దానివల్ల ఇప్పుడు జలయజ్ఞానికి బాధ్యుడు అంటూ లేకుండా పోయాడు. అంతేకాదు, ఆ ముగ్గురిలో హీరాలాల్ సమారియా, రాజీవ్ రంజన్ మిశ్రాలను ఎంపిక చేసిన వారెవరో కూడా అంతుచిక్కని విషయం. హీరాలాల్ సమారియాను ఇరిగేషన్ కార్యదర్శిగా కొనసాగిస్తే, జలయజ్ఞం ముందుకు కదలడం అసాధ్యం అని ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు మొత్తం ముఖ్యమంత్రికి అర్థమయ్యేటట్లు సూచనలు పంపారు.

మూడు ప్రాజెక్టులు, ఆరు కాంట్రాక్టులుగా హాయిగా సాగిపోతూ వుండిన ఇరిగేషన్ శాఖను ఇంతగా చిందరవందర చేసుకోవడం ఎందుకో ఎవరికీ అర్థం కావడం లేదు. తన పరిధిలోకి వచ్చే ప్రాజెక్టులన్నిటినీ నఖశిఖ పర్యంతం పరిశీలించి, తప్పులెక్కడ వున్నాయో వెదుకుతున్నాడు సమారియా. అది ఆయన నైజం. గుంటూరు కలెక్టర్‌గా వున్నప్పుడే ఆయన తత్వం ఏమిటో మొత్తం అధికార గణానికి, రాజకీయ వాదులకు అర్థమయ్యింది.

> **నీటి కార్యదర్శుల నిఖార్సైన నిర్ణయాలతో...**

శర్మ బదలీ, ముగ్గురు కార్యదర్శుల ఏర్పాటు, హీరాలాల్ సమారియా నియామకం అనే మూడు తప్పులకూ బాధ్యుడు సిఎం పేషీ స్పెషల్ సెక్రటరీ భాను కారణమని ఒక వర్గం అధికారుల వాదన. ఈశాన్య రాష్ట్రాలలో వున్నప్పుడే వివాదాలలో మునిగితేలిన ఘనుడు భాను. ఐఎఎస్ లాబీలో తనకున్న పలుకుబడితో ఆ వివాదాల ఊబి నుంచి బయటపడి, సిఎం పేషీలో చేరారాయన. ఒకరకంగా తతిమా కార్యదర్శులందరిలోకి ఆయనే బలవంతుడక్కడ. ఇరిగేషన్ శాఖలో వందల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు, రాజకీయవాదులు పంచుకుంటూ వెళ్తున్నారే తప్ప తన వంక చూడడం లేదన్న కినుకతో చాలాకాలం అల్లాడాడు భాను. తాను చిలక కొట్టుడు కొట్టడానికి వీలు లేకుండా అడ్డం పడుతున్నది శర్మ అనే అనుమానం ఆయనలో ఎప్పటి నుంచో వుండింది. సిఎం పేషీతో సంబంధం లేకుండా ఫైళ్లను నడిపించడం వల్ల ఈ పరిస్థితి అనే భావనతో, చాలా తెలివిగా శర్మను తప్పించారు. మళ్లీ అక్కడ ప్రిన్సిపల్ కార్యదర్శి స్థాయి అధికారి వస్తే, తన మాట వినకపోవచ్చు అనే వుద్దేశంతో ముగ్గురు కార్యదర్శుల ప్రతిపాదన చేశాడట ఆయన. ఆ ముగ్గురు కూడా ఇంజనీరింగ్ చదువు చదివిన వారైతే జలయజ్ఞం మరింత సాఫీగా సాగుతుందని ముఖ్యమంత్రికి సలహా ఇచ్చాడట.

కార్యదర్శులకు ఇంజనీరింగ్ పరిజ్ఞానం ఎందుకు అన్న ఆలోచన చేయకుండా భాను చెప్పాడు కదా అని ముఖ్య

తరువ 6వ పేజీలో

ప్రభుత్వానికి కరెంట్ షాక్

పంచాయతీ ఎన్నికల ప్రచారానికి పాశుపతాస్త్రంగా పనికి వస్తుందని, 24 గంటల పాటు గ్రామాలకు కూడా కరెంట్ ఇవ్వబోతున్నామని విద్యుత్ మంత్రి షబ్బీర్ ఆలీ చేసిన ప్రకటన బెడిసి కొట్టింది. రాష్ట్ర ప్రభుత్వం మొత్తాన్ని ఇరకాటంలో పెట్టింది.

మన రాష్ట్రంలో కరెంట్‌కు ఎంత కటకటగా వుందో తెలియని వారు లేరు. పల్లెలకు ఏడు గంటల పాటు కరెంట్ ఇస్తేనే పట్టణాలలో రోజుకు నాలుగైదు గంటల పాటు కోత విధించక తప్పడం లేదు. వానలు బాగా పడి, జలాశయాలు పొంగి ప్రవహించినా ఈ పరిస్థితి మారలేదు. రైతులకు ఏడు గంటల పాటు కరెంట్ ఇవ్వడానికి ప్రక్క రాష్ట్రాల నుంచి దినానికి ఐదు కోట్లు ఖర్చు పెట్టి కరెంట్ కొంటున్నామని ప్రజాపథం సభలలో గొప్పగా చెప్తున్నాడు ముఖ్యమంత్రి. ఈ పరిస్థితిలో 24 గంటలూ కరెంట్ సరఫరా చేస్తామని చెప్పడంలో విద్యుత్ మంత్రి

> **షబ్బీర్ ఆలీ ప్రకటన వికటనతో...**

వుద్దేశం ఏమిటి? ఏదో నోరు జారి, పొరపాటున చేసిన ప్రకటన కాదది, ఆ ప్రకటన చేయడానికి ముందు విద్యుత్ శాఖ అధికారులందరితో సమావేశం జరిపారాయన. వారితో చర్చించిన తర్వాతే ప్రకటన

తరువ 6వ పేజీలో



వీ[illegible]సిమ్!

ఇప్పుడు

149[illegible]

గమనిక :

సిమ్‌కార్డు కావలసినవారు ఫోటో మరియు ఐ.డి. కార్డు, ఓటర్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్, బ్యాంకు పాసుబుక్ ఏదైనా ఒకటి జెరాక్స్ కాపీ తీసుకురావలెను.

Reliance IndiaPhone

బాలాజి వాచ్ & ఎలక్ట్రానిక్స్ ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 2324123

బాలాజి ప్లాజా నర్తకి థియేటర్ ఎదురుగా, నెల్లూరు . ఫోన్ : 2332178

బాలాజి మొబైల్స్ BSNL కార్యాలయం ప్రక్కన, [illegible] రోడ్, నెల్లూరు. సెల్ : 93966 16166



Dr.SRK. (E.M.) HIGH SCHOOL

(Recognised by the Govt of A.P.)

Magunta Layout, Nellore - 524 003. Ph: 2325199

ప్రతి విద్యార్థిపై మా దృష్టి - ప్రతి విద్యార్థి ప్రగతే మా ధ్యేయం

SSC RESULTS - 2006

Sl. No.	Name	Tel	Hin	Eng	Mat	Sci	Soc	Tot	%
1.	Ch.Divya	91	89	89	99	97	94	559	93.17
2.	G.Ravi Teja	90	91	82	100	97	94	554	92.33
3.	M.Mardan Ali Nawaz	92	91	80	100	97	93	553	92.17
4.	J.Pavani Priyadarsini	87	93	82	100	96	92	550	91.67
5.	M.Vijaya Krishnakanth	91	89	81	100	92	97	550	91.67
6.	M.Hima Bindu	86	93	81	99	95	96	550	91.67
7.	T.Deekshitha	95	90	80	100	93	90	548	91.33
8.	T.Gayathri Priya	95	87	82	100	92	91	547	91.17
9.	S.Ashritha Chowdary	91	84	84	99	93	95	546	91.00
10.	M.Venkata Trived	90	89	83	99	94	91	546	91.00
11.	V.Vijayakasyap	90	88	84	100	95	89	546	91.00
12.	Y.Mani Poojitha	91	89	85	95	94	89	543	90.50
13.	I.Alekhya	90	88	85	98	93	89	543	90.50
14.	V.VMR Ashok Vardhan	87	82	86	100	97	90	542	90.33
15.	V.Nagameghana	89	87	78	99	94	94	541	90.17
16.	P.Suresh Kumar	88	84	86	98	91	94	541	90.17
17.	P.Sai Krishna	91	84	77	99	93	95	539	89.83
18.	M.Swathi Chandana	93	86	79	100	97	84	539	89.83
19.	D.Sai Kumar	91	81	86	100	93	88	539	89.83
20.	S.Naga Teja Sree	88	87	81	100	94	87	537	89.50
21.	V.Durga Venkatesh	91	75	84	99	96	92	537	89.50
22.	K.Navya Teja	90	81	78	100	94	93	536	89.33
23.	Y.Nishanth Reddy	91	87	79	99	95	85	536	89.33
24.	R.Srinivasa Chakravarthy	93	83	84	98	89	88	535	89.17
25.	G.Prasanth	90	82	85	98	95	84	534	89.00
26.	G.Naga Sruthi	91	89	77	100	94	83	534	89.00
27.	D.Sachin Sai	87	86	76	99	89	96	533	88.83
28.	D.Chandrusha	86	73	85	99	93	96	532	88.67
29.	B.Penchala Gunadeep	91	86	71	95	98	90	531	88.50
30.	K.Tejdeep	86	86	82	92	91	92	529	88.17
31.	D.Haritha	90	89	87	92	83	88	529	88.17
32.	G.V.Sujith Kumar	90	86	77	90	93	92	528	88.00
33.	A.Abhishek	89	85	78	98	91	85	526	87.67
34.	T.Sruthi	94	91	75	99	89	78	526	87.67
35.	T.R.Sayi Nikhil	91	75	84	94	88	93	525	87.50
36.	A.Jaswanth	88	83	80	98	91	84	524	87.33
37.	G.V.S.Anirudh Kumar	88	87	76	99	89	84	523	87.17
38.	N.Haricharan Vihari	90	79	76	98	96	84	523	87.17
39.	C.Ravi Teja	89	72	76	98	96	90	521	86.83
40.	S.Maniteja Reddy	92	79	81	99	90	80	521	86.83
41.	E.Pradeep Kumar	87	82	79	98	91	83	520	86.67
42.	J.V.V.N.Dheeraj	86	87	76	100	90	80	519	86.50
43.	V.Chaitanya	90	76	75	97	90	91	519	86.50
44.	T.Malavya Kumar	86	84	82	99	84	82	517	86.17
45.	T.Sai Krishna	79	83	77	99	82	96	516	86.00
46.	G.V.C.Roopa Naidu	92	82	78	95	89	80	516	86.00
47.	S.Sai Teja	90	81	78	94	86	86	515	85.83
48.	P.Venkata Sai Tripti	78	76	81	100	93	87	515	85.83
49.	J.Sujana	88	85	75	98	87	82	515	85.83
50.	K.Thrinaini	90	92	74	98	79	80	513	85.50
51.	K.Mouli Krishna	88	89	70	99	88	79	513	85.50
52.	P.Sai Kiran Reddy	83	80	72	100	90	88	513	85.50
53.	Ch.Trinesh	87	80	76	97	90	83	513	85.50
54.	R.Smaran	82	90	79	95	80	86	512	85.33
55.	Z.Siddu Nikith	87	73	77	94	91	89	511	85.17
56.	M.Siva Sai	89	73	84	97	83	83	509	84.83
57.	M.Asma Fathima	86	86	78	95	82	81	508	84.67
58.	V.Neeraja	91	86	71	96	86	78	508	84.67
59.	A.Neeharika	87	69	76	99	93	83	507	84.50
60.	B.Naga Supreeth	89	82	77	91	86	81	506	84.33
61.	K.Krishna Saketh	84	80	73	95	89	85	506	84.33
62.	C.Mahesh	85	84	69	97	86	85	506	84.33
63.	V.Nitheesha Reddy	83	77	70	95	95	85	505	84.17
64.	Ch.Praise Amulya	87	86	78	98	84	72	505	84.17
65.	S.Rahul	83	82	81	91	84	84	505	84.17
66.	V.Sindhu	87	66	78	98	90	85	504	84.00
67.	M.Nagarjuna	84	78	74	94	90	84	504	84.00
68.	K.Sai Ramani	89	74	73	96	87	84	503	83.83
69.	L.Praveen Kumar	87	75	80	93	84	81	500	83.33
70.	B.Mounika Priya	88	77	66	97	87	85	500	83.33
71.	Sk.Sana Ahamadi	88	86	70	90	87	79	500	83.33
72.	R.Roopesh	82	85	75	97	84	77	500	83.33
73.	G.Hemanth Sai Kumar	88	82	73	90	85	80	498	83.00
74.	V.Vasavi	82	66	75	93	90	89	495	82.50
75.	G.Manoj Kumar	87	77	71	97	87	75	494	82.33
76.	L.Dheeraj Krishna	81	79	69	96	87	78	490	81.67
77.	B.Swathi	85	84	70	93	79	79	490	81.67
78.	M.Geethika	85	75	75	92	79	83	489	81.50
79.	K.Ramcharan Teja	75	67	66	98	95	87	488	81.33
80.	Ch.Jithin	87	77	64	94	93	71	486	81.00
81.	V.Kavya	81	82	79	88	73	83	486	81.00
82.	Z.Sravya	83	75	73	92	84	77	484	80.67
83.	S.Sai Pramod	82	74	67	97	79	85	484	80.67
84.	R.Renuka	87	65	74	90	88	80	484	80.67
85.	T.Balaswamy Reddy	77	74	73	99	80	80	483	80.50
86.	Ch.V.AnanthRaviKumar	86	78	71	97	78	73	483	80.50
87.	V.Thivikram	84	74	69	96	83	76	482	80.33
88.	D.Prasanth	85	76	63	89	88	79	480	80.00
89.	J.Kalyani	89	76	73	98	76	67	479	79.83
90.	D.Jithendra	82	65	70	94	89	79	479	79.83
91.	N.Alekhya Reddy	71	68	80	91	83	85	478	79.67
92.	P.Anusha	87	74	75	84	77	79	476	79.33
93.	K.Sahithi	82	75	70	85	79	84	475	79.17
94.	R.Venkata Zeenath Soura	79	65	72	98	86	75	475	79.17
95.	V.Sriharsha Chowdary	84	77	72	90	72	78	473	78.83
96.	V.Sai Manasa	85	84	69	92	73	69	472	78.67
97.	U.Sriram Kumar	81	65	73	88	82	83	472	78.67
98.	Sk.Audil Babu	76	70	69	86	87	84	472	78.67
99.	M.Sumanth	86	47	76	88	83	90	470	78.33
100.	G.Swathi	87	74	74	90	73	71	469	78.17
101.	N.Sai Chandana	84	71	70	88	82	74	469	78.17
102.	M.Jagadish Chandra	84	65	71	89	87	73	469	78.17
103.	C.R.Anil Gopal	82	77	67	89	76	77	468	78.00
104.	N.Krishna Teja	86	64	71	90	83	71	465	77.50
105.	N.Srutha Keerthi	81	66	58	97	84	77	463	77.17
106.	C.M.A.Fairoz Ahmed	80	83	70	89	78	62	462	77.00
107.	T.Sai Theja	68	63	76	82	86	86	461	76.83
108.	K.Jagruthi	76	57	73	90	87	76	459	76.50
109.	K.Rijutha	77	65	69	95	74	77	457	76.17
110.	M.HarshavardhanReddy	81	77	67	95	69	68	457	76.17
111.	B.Nithish Srikarthik	89	74	58	90	77	68	456	76.00
112.	Y.Chaithanya	83	71	66	85	73	76	454	75.67
113.	C.P.LakshmiSaiSwetha	80	61	69	94	75	70	449	74.83
114.	M.Shanmuk Srinivas	81	53	67	91	83	73	448	74.67
115.	K.Manovikas	87	60	68	81	70	80	446	74.33
116.	G.V.Sravan Babu	80	67	66	94	76	63	446	74.33
117.	P.Mustaq	83	67	69	76	77	71	443	73.83
118.	K.Srihari	77	55	63	83	80	82	440	73.33
119.	K.Sriteja	80	61	61	82	74	82	440	73.33
120.	P.S.R.Bharadwaj	79	69	64	82	75	69	438	73.00
121.	D.Sravan Kumar	86	61	71	63	73	82	436	72.67
122.	V.Chaitanya Krishna	78	66	66	88	71	67	436	72.67
123.	Sk.Shabhan Afroz	73	80	63	71	79	68	434	72.33
124.	S.Venkata Sai Supraja	84	69	74	69	69	66	431	71.83
125.	D.Vaisali	81	64	67	81	70	64	427	71.17
126.	T.Sharon Prathyusha	71	76	79	55	65	78	424	70.67
127.	V.Sravathi	78	83	66	72	67	57	423	70.50
128.	R.Kavya	70	53	66	87	66	68	410	68.33
129.	R.V.S.Chaithanya	78	69	71	62	62	66	408	68.00
130.	V.Krishna Kanth	68	70	65	77	63	59	402	67.00
131.	P.Divya Saraswathi	79	48	65	76	63	65	396	66.00
132.	L.Gowri ShanmukhaPriya	84	62	59	81	59	49	394	65.67
133.	K.Hima Bindu	80	49	63	65	75	62	394	65.67
134.	G.Divya Sree	50	63	65	82	61	69	390	65.00
135.	R.Anil Satya Kumar	72	60	56	71	68	57	384	64.00
136.	P.Priyanka	80	62	64	63	64	50	383	63.83
137.	G.Zebedia Pratap Singh	79	38	63	62	71	64	377	62.83
138.	S.ChandraKanth	71	67	55	68	60	55	376	62.67
139.	Ch.Chaitanya	50	61	54	71	56	78	370	61.67
140.	A.Suneesh Jacob	66	52	58	89	61	43	369	61.50
141.	U.Sindhusha	70	66	68	50	56	53	363	60.50
142.	V.Nirmita	66	60	71	46	60	54	357	59.50
143.	G.Swathi	56	62	69	59	48	58	352	58.67
144.	K.Sai Vishu Teja	70	35	55	46	43	66	315	52.50
145.	T.Chaitanya	51	42	43	56	39	45	276	46.00

FIRST CLASS	141
SECOND CLASS	3
THIRD CLASS	1

RESULT ANALYSIS	
500 AND ABOVE	72
480 (80%) ABOVE	88
Mathematics 100/100	16

90% +		80% +	
Maths	102	Telugu	114
Science	48	Hindi	62
Social	26	English	32

Admission Test June 1st at 9 A.M

Re - Opening of School 7th June

మార్కులు "ఎలాగైనా వస్తాయి". కాని "విజ్ఞానాన్ని" పెంపొందించుట అంత సులభం కాదు.
తల్లిదండ్రులు ఆలోచించవలసినదిగా ప్రార్థన.

Smt M. Beulah Grace, B.Sc., B.Ed
Head Mistress

P. Krishna Murthy M.Com.,
Principal / Correspondent

షేర్ల మాయా జూదం

వాన రాక, ప్రాణం పోక కనిపెట్ట లేనట్లే, షేర్ మార్కెట్ పతనాన్ని ఊహించగల్గిన వాడు కూడా ఈ భూమ్మీద పుట్టలేదనడం నిజం. ఒక్క వారం క్రితం వరకు భారతీయ షేర్ మార్కెట్ ఎదుగుదలకు ఆకాశమే హద్దు అన్నట్లు కన్పించింది. షేర్ మార్కెట్ స్థాయికి సూచిక అయిన బొంబాయి స్టాక్ ఎక్ఛేంజ్ సెన్సెక్స్ 12500 పాయింట్లు దాటింది. ఈ ఊర్ధ్వముఖ ప్రయాణం 15వేల పాయింట్ల వరకు వెళ్లవచ్చునని మార్కెట్ నిపుణులనబడే వారు అంచనాలు వేశారు. హర్షద్ మెహతా రోజులను మరపించే రీతిలో సాగుతుండిన సెన్సెక్స్ ఒక్కసారిగా పాతాళానికి దిగజారి పోయింది. మూడంటే మూడు రోజులలో దాదాపు రెండు వేల పాయింట్లు పతనమైంది. షేర్ మార్కెట్ విలువ 4లక్షల కోట్ల రూపాయల వరకు అదృశ్యమై పోయింది. చిన్న పెట్టుబడిదారులు కోలుకోలేనంతగా నష్టపోయారు. పెద్ద పెట్టుబడిదారులు కూడా నెత్తిన చెంగేసుకున్నారు. మ్యూచువల్ ఫండ్స్ సైతం తమ నికర విలువలో 15 శాతానికి పైగా కోల్పోయాయి. మొన్న సోమవారం రోజు అయితే, మార్కెట్ పతనం ఆ రంగంలోని వారిని అయోమయంలో ముంచెత్తింది. చరిత్రలో అత్యంత భయానకమైన బ్లాక్ మండే నాటి పరిస్థితులు పునరావృతమౌతున్నాయేమోనన్న భీతితో అందరూ హడలి పోయారు. సోమవారం ఒక్క రోజు రెండు సార్లు ట్రేడింగ్‌ను నిలిపి మరీ, పతనం వేగాన్ని అదుపు చేయవలసి వచ్చింది.

షేర్ మార్కెట్ అంటేనే, ఒడిదుడుకులమయం. క్రిందా మీదా పడుతూ, లేస్తూ నడవడమే దాని తత్వం. అయితే ఆ ప్రభావ పతనాలు ఒక స్థాయిలో నడిచినంత కాలం ఇబ్బంది లేదు. కానీ ఒకే వారం ఆకాశం నుంచి నేల రాలితే, లక్షలాది పెట్టుబడిదారుల కొంపలు కొల్లేరు అవుతాయి. ఇప్పుడు జరిగింది అదే.

మన షేర్ మార్కెట్‌లో విదేశీ పెట్టుబడిదారుల పాత్ర ఎక్కువ కావడం వల్లనే తరచూ ఈ దుస్థితి వస్తున్నదని చెప్తున్నారు నిపుణులు. ప్రపంచంలో ఏ మూల లాభాలు కన్పిస్తే అక్కడ పెట్టుబడి పెట్టడం కొన్ని పాశ్చాత్య సంస్థలకు అలవాటు. తమ పెట్టుబడికి ఎప్పుడు ప్రమాదం కన్పిస్తే అప్పుడు తట్టా బుట్టా సర్దుకుని వెళ్లిపోవడం వారి లక్షణం. కేంద్ర ప్రభుత్వం, విదేశీ పెట్టుబడిదారులను ట్రేడర్లుగా పరిగణించి, వారికొచ్చే లాభాల మీద పన్ను శాతాన్ని పెంచబోతుందని ప్రచారం జరిగింది గత వారం. దానితో భయపడిన ఈ విదేశీయులు ఒక్కసారిగా తమ షేర్లను అమ్మకానికి పెట్టారు. దానితో మార్కెట్ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడికి గురైంది. కేంద్ర ఆర్థికమంత్రి చిదంబరం, అటువంటి పన్ను ప్రతిపాదన లేదని ఎంతగా మొత్తుకున్నా ఎవరూ పట్టించుకోలేదు. పుకార్లను మాత్రమే నమ్మే దురలవాటు షేర్ మార్కెట్‌కు ఎప్పుడూ వుంది. చివరకు రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగి, బ్యాంకులన్నిటినీ అప్రమత్తం చేసి, ఎల్‌ఐసి వంటి స్వదేశీ సంస్థల చేత పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరిపిన తర్వాత కానీ, మార్కెట్ పతనం ఆగలేదు. కానీ అప్పటికే జరగవలసిన నష్టం జరిగిపోయింది.

అయితే మార్కెట్ పతనానికి కేవలం విదేశీయులను మాత్రమే నిందించి ప్రయోజనం లేదు. చేతిలో షేర్ పత్రం లేకుండా, చిల్లిగవ్వ డబ్బు పెట్టుబడి పెట్టకుండా రోజువారీ కొనుగోళ్లు, అమ్మకాలు నిర్వహించే డెరివేటివ్స్ ట్రేడింగ్ పద్ధతి కూడా తరచూ మార్కెట్ ఒడిదుడుకులకు లోను కావడానికి కారణమన్న నిజం అంగీకరించాలి. ఎవరి కోసం, ఎందుకోసం ఈ పద్ధతి ప్రవేశ పెట్టారో తెలియదు కానీ, దానివల్ల షేర్ మార్కెట్ వ్యాపారం ఒక జూదంగా మారి పోయింది. కేవలం షేర్లతోనే కాకుండా, సెన్సెక్స్ పెరుగుదల, తరుగుదలపై కూడా జూదం నిర్వహించుకునే అవకాశం కల్పించింది ప్రభుత్వం. ఈ ట్రేడింగ్ పద్ధతులను పూర్తిగా రద్దు చేసి, చేతిలో షేర్ పత్రం వున్న వారే అమ్మకాలు చేయాలని; డబ్బు చెల్లించి మాత్రమే కొనుగోలు చేయాలని నిబంధన విధిస్తే ఇటువంటి అకస్మాత్తు పతనాలు నివారించే వీలు కల్గుతుంది.

అయితే అదృష్టవశాత్తు మన షేర్ మార్కెట్ మౌలిక పునాదులు చాలా పటిష్టమైనవి. అందువల్లనే ప్రపంచంలోని తతిమా మార్కెట్లు పూర్తిగా పతనమైన పరిస్థితులలో కూడా ఆటుపోట్లు తట్టుకుని నిలబడగల్గుతున్నది. ఇప్పుడు కూడా మూడు రోజులలో పరిస్థితి చక్కదిద్దగలిగే పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ వున్నాయి అంటే అందుకు కారణం, మార్కెట్ మౌలిక పునాదుల పటిష్టత. వీటిని మరింత బలోపేతం చేయడానికి, కేవలం పుకార్ల భయంతో లక్షల కోట్ల రూపాయల విలువ కోల్పోయి, పెట్టుబడిదారులను దివాలా తీయించే ప్రమాదాన్ని నిరోధించడానికి మరిన్ని సంస్కరణలు చేపట్టవలసిన అవసరం వుంది. మార్కెట్‌లో అనూహిత పతనాలు సంభవిస్తున్నప్పుడు, ట్రేడింగ్‌ను ఒకటి రెండు రోజుల పాటు నిలిపివేసే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లో పెట్టుకోవడం వాటిలో ఒకటి.

జమీన్‌రైతు

28-5-1956

పేజీలు: 8 వెల:0-2-0

హుద్‌హుద్ పెట్టబడిన బిడ్డ బ్రతికి వుండుట

ఒంగోలు దగ్గర దేముడు చెరువు సమీపాన చనిపోయిన 2నెలల బిడ్డను 11తేది ఖననం చేశారట. కాని బిడ్డ తల్లికి కలలో ఎవరో కనుపించి శిశువు బ్రతికి వున్నట్లు చెప్పారట. దాని మీదట మరు రోజు త్రవ్వి చూడగా బిడ్డ బ్రతికి వున్నదట. ముఖ వర్చస్సు తగ్గలేదట. గాని, గుండె నీరసంగా వున్నదట. బిడ్డకు మామూలుగా ఆహారం యిస్తున్నారట. ఇదేమి మహత్తో చూడండి.

నెల్లూరు ముచ్చట్లు

నెల్లూరు మున్సిపల్ ఎన్నికలు

మొత్తం 28 వార్డులు, 32 స్థానాలకుగా 22, 23తేదుల్లో 18 వార్డులకు మాత్రం 23 నామినేషన్లు వేయబడినవి. కొరవ పది వార్డులకు నిలవ వున్నవి. ఆఖరు గడువు 25తేది కాబట్టి తక్కిన నామినేషన్లు భర్తీ కావచ్చును.

పౌర సమితి పక్షాన బిరదవోలు రాజారాం గారు (బి.డి.ప్రసాదరావు, కె.ఎల్.నారాయణరావు గారల బంధువు) మే 21తేది కంటే ముందుగానే ఓటర్ల లిస్టు సవ్యయి చేయలేదనే కారణం వలన, ఎలక్షన్స్ వాయిదా వేయమని గుంటూరు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారనీ, సదరు పిటిషన్ అడ్మిషన్ గురించి విచారించుటకు 25.5.56తేదీకి వాయిదా వేయబడి యున్నదని తెలుస్తున్నది.

డాక్టర్ మోడీ గారి సమస్కారములు

డాక్టర్ మోడీ గారు బెంగుళూరు నుంచి 23తేది 'జమీన్‌రైతు'కు ఉత్తరం వ్రాస్తూ 'జమీన్‌రైతు' చేసిన సేవకు అభివందనములు తెలుపుతూ, తనకు సహాయ పడిన పౌరులందరికీ తన నమస్కారములు వెల్లడింపమనిరి.

రూ.10లు కానుక

డాక్టర్ మోడీ గారు 'జమీన్‌రైతు'కు రూ.10ల కానుక పంపిరి. దానిని వందనములతో స్వీకరిస్తూ, ఆ రూ.10లను బీద నేత్ర రోగులకు వినియోగించుటకు నిశ్చయించాము.

కస్తూరి దేవి విద్యాలయం

నెలబల్లి సుందరరామిరెడ్డి, సుబ్బారెడ్డి గారలు (గూడూరు) ఒక గది నిమిత్తం రూ.1000/-లు వెయ్యి రూపాయలు పిరాళమిచ్చి సాయపడినందులకు మా హృదయ పూర్వక వందనములు.

– పొణకా కనకమ్మ, అధ్యక్షురాలు

వార్తలు

సర్‌ఛార్జి చెల్లింపు

భూమి శిస్తు సర్‌ఛార్జి చెల్లింపు, మొత్తం నిర్ణయింపబడిన 30 రోజులలోగా చెల్లించాలని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది. సర్‌ఛార్జి ఎంత చెల్లించవలసింది రెవెన్యూ యిన్‌స్పెక్టరు నిర్ణయిస్తాడు.

నందికొండ కుడి కాల్వ

నందికొండ కుడికాలువ ఎగువ లెవల్లో త్రవ్వే విషయం స్పెషల్ చీఫ్ ఇంజనీరు పరిశీలిస్తున్నారని సంజీవరెడ్డి గారు ప్రకటించారు. వీరి పరిశీలన హైలెవలుకు సుముఖమైతే దర్శి, పొదిలి, ఉదయగిరి మున్నగు ప్రాంతాలు ఎంతో లాభపడతాయి.

ఒక సంవత్సరం వాయిదా

ప్రీయూనివర్శిటీ కోర్సును మరొక

తరువ 10వ పేజీలో

50 పైసలు ఖరీదు
పల్లె క్రితం

అయ్యోర్లు కాదు, సోంబేర్లు!

పాతతరం ఉపాధ్యాయుల మాదిరి విద్యార్థులను వున్నతంగా తీర్దిదిద్దాలన్న చిత్తశుద్ధి, క్రమశిక్షణ, నీతి నిజాయితీ వంటి అంశాలు, క్రమశిక్షణతో కూడిన సమయ పాలన వంటి నైతిక విలువలు నేటి ఉపాధ్యాయులలో కనుమరుగవుతున్నాయి. విద్యార్థులకు మంచి చదువు చెప్పాలన్న విషయాన్ని ప్రక్కన బెట్టి జీతం కోసం పని చేసేవాళ్లు ఎక్కువయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన మరీ అధ్వాన్నమయ్యింది. దీనివల్ల పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఉన్నత విద్యకు, నవ సమాజానికి దూరమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువు చట్టుబండలయ్యింది. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ నేటి ఉపాధ్యాయుల్లో కొరవడ్డాయి.

బిట్రగుంట — కె.అనిత

అందుబాటులో లేని కిరోసిన్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 56 ఏళ్లయ్యింది. కాంగ్రెస్, బిజెపి నాయకులు దేశాన్ని పాలిస్తున్నారు. ఏవేవో చేశామని చెబుతున్నారు. కాని చౌకధర దుకాణాల్లో నిత్యావసర వస్తువులను సైతం అందుబాటులో పెట్టలేక పోయారు. కిరోసిన్, చక్కెర, బియ్యం, మిరపకాయలు, చింతపండు, మంచి నూనె నేటికీ స్వేచ్ఛా విపణిలో దొరకడం లేదు. కిరోసిన్ రేషన్ షాపుల్లో రెండు లీటర్లు మించి పోయరు. దీనికి రేషన్‌కార్డు వుండాలి. బ్లాక్ మార్కెట్‌లో కిరోసిన్ లీటరు 30 రూపాయలకు అమ్ముతుంటారు. విద్యుత్ కోత వల్ల ఇళ్లలో కిరోసిన్ బుడ్లు వెలిగించుకొనే వసతి దీనివల్ల లేకుండా పోతుంది. చార్జింగ్ లైట్లు, కొవ్వొత్తులు అందరూ కొనలేరు. రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి బహిరంగ మార్కెట్‌లో కిలో 19 రూపాయలకు అమ్ముతున్నారు. ఇదా దేశం సాధించిన స్వయం సమృద్ధి? ప్రజావసరాల దృష్ట్యా కిరోసిన్‌ను కార్డులతో సంబంధం లేకుండా అందరికీ పోసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలి. ఈ వ్యవహారంలో ప్రజా ప్రతినిధులు ప్రజల అవసరాలు గుర్తెరిగి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

నెల్లూరు — ఎ.మరకతమ్మ

అదుపు లేని వాగ్దానాలు

ఈ మధ్య ఐదు రాష్ట్రాల అసెంబ్లీ

తరువ 10వ పేజీలో

శ్రీ వేంకటేశ్వర విద్యాలయం
ఇంగ్లీషు మీడియం హైస్కూల్
స్పిన్నింగ్ మిల్ లే అవుట్, కరెంట్ ఆఫీసు దగ్గర, నెల్లూరు - 4.



50% ఫీజులో రాయితీ కలదు. వెంటనే సంప్రదించండి
సొంత భవనము - ఇది ఒరిజినల్ ఫోటో. కంప్యూటర్ గ్రాఫిక్ ఫోటో కాదు
ప్లేక్లాస్, యల్‌కేజి, యుకేజి మరియు 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు
2006-07 విద్యాసంవత్సరమునకు అడ్మిషన్లు ప్రారంభమైనవి.
పరిమిత సీట్లు వెంటనే సంప్రదించండి ప్రతిక్లాసుకు ఒక సెక్షన్ మాత్రమే
అంతర్జాతీయ, హైటెక్ విద్యా ప్రమాణాలతో, సనాతన ధర్మ యోగ, మెడిటేషన్‌లతో పాటు మారుతున్న కాల ప్రమాణాలకనుగుణంగా, పోటీ ప్రపంచమును ధీటుగా ఎదుర్కొనుటకు విద్యార్థులకు సరియైన శిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించబడును.
నిజమే! :- దయచేసి మా పాఠశాలను సందర్శించి, వసతులను స్వయముగ చూచి, సంతృప్తి చెందిన తర్వాత, మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు మా స్కూలు నందు చేర్పించండి.
ఎ.వి.రవీంద్రకుమార్ M.A., M.Phil., B.Ed. ప్రిన్సిపాల్ ఫోన్: 5532577, సెల్: 98490 56880
వివరములకు సంప్రదించండి
కె. సుందర రామిరెడ్డి D.S.P. (Retd) కరస్పాండెంట్ ఫోన్:2305545, సెల్: 9440247196

నెల్లూరు సంగతులు

'హెల్మెట్' మన మంచికే

నెల్లూరు శివారు ప్రాంతాల్లో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన వారిలో 90 శాతం మంది తలకు బలమైన గాయాలు తగిలి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి డ్రైవ్ చేస్తే ప్రమాదం జరిగినా ప్రాణాపాయం వుండదని సీనియర్ పోలీసు అధికారులు చెబుతున్నారు. మే నెల ప్రారంభమైంది మొదలు ఆరు మంది స్కూటరిస్టులు తలకు గాయాలయ్యే ప్రాణాలు కోల్పోయారు. 20తేది చెముడుగుంట సమీపంలో రోడ్డు ప్రమాదంలో

ఇబ్బందైనా వాడక తప్పదు

మరణించిన కోర్బు వుద్యోగి బాలిరెడ్డి హెల్మెట్ లేకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారు. ఎన్టీఆర్‌నగర్ సమీపంలో బైపాస్‌రోడ్డులో వారం రోజుల క్రిందట రోడ్డు ప్రమాదంలో మరణించిన అరుణ్‌కు తలకు బలమైన గాయమై ప్రాణాలు పోయాయి. కేసులు వ్రాస్తున్నా నగరంలో ఎక్కువ మంది హెల్మెట్ ధరించకుండానే ద్విచక్ర వాహనాలు నడుపుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనదారుల కుటుంబ సభ్యులను కౌన్సెలింగ్ చేస్తే తప్ప హెల్మెట్ ధరించే విషయంలో నెల్లూరీయుల్లో మార్పు కనపడేట్లు లేదు.

అమ్మ తనం... అమ్మకానికి

తల్లితండ్రులకు బిడ్డల పట్ల, బిడ్డలకు తల్లితండ్రుల పట్ల మమకారం తగ్గిపోతుందనే దానికి నిదర్శనంగా నెల్లూరు చంద్ర బాబు నగర్‌లో జరిగిన సంఘటనను చెప్పుకోవచ్చు. ఈ ప్రాంతా నికి చెందిన మహిళ తన పేగు తెంచుకొని పుట్టిన బిడ్డను 150 రూపాయలకు అమ్మేసి వెళ్లిపోయింది. చంద్రబాబు నగర్‌లో కూలీనాలీ చేసుకొని జీవనం సాగించే వారెక్కువ. ఒకటిన్నర నెల క్రితం జయమ్మ అనే ఎనిమిది నెలల గర్భవతి ఇక్కడకు వచ్చి 160 రూపాయలకు ఒక గుడిసెను అద్దెకు తీసుకొంది. పాచి పనులు చేసుకొని జీవనం సాగిస్తుండిన జయమ్మ వద్దకు ఒక వ్యక్తి స్కూటర్‌పై వచ్చేవాడు. అతనే తన భర్తని చుట్టుప్రక్కల వాళ్లకు చెప్పేది. ఈ మధ్య కాన్పు కోసం ఆస్పత్రిలో చేరిన ఆమె

రూ.150కు బిడ్డను అమ్మేసింది

21తేది ఆడబిడ్డతో సహా చంద్రబాబునగర్‌కు వచ్చింది. గుడిసె లోని పెట్టెబేడా సర్దుకొని కన్నబిడ్డను ఈ ప్రాంతంలోని ఒక మహి ళకు 150 రూపాయలకు అమ్మేసి, చక్కా వెళ్లిపోయింది. ఈ విష యం ఈ నోటో, ఆ నోటా ప్రాకి ఈ ప్రాంతంలో చర్చనీయాంశ మయ్యింది. 21 ఏళ్ల మహిళ ఇక్కడ ఎందుకు ఆశ్రయం పొంది; బిడ్డను వదలి పోయిందో ఈ ప్రాంతీయులకు అర్థం కావడం లేదు. మొత్తం మీద చంద్రబాబునగర్‌లో అపరిచిత వ్యక్తుల ఆవాసం వల్ల భవిష్యత్తులో తామెక్కడ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని స్థానికులు లబోదిబోమంటున్నారు.

నారు కృష్ణయ్య వివరణ

తానింత వరకు భూకబ్జాలకు పాల్పడలేదని సిబిటియు

కొరవ 11వ పేజీలో



తెలుగుగంగ కాల్వ పనుల పురోగతిని కలెక్టర్ బంగ్లాలో సమీక్షిస్తున్న కలెక్టర్ రవిచంద్ర, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ రామయ్య.

పోలీసంటే ఇంత సలీసా?

నెల్లూరు నగరంలోని పోలీస్‌స్టే షన్లలో న్యాయం నేతి బీరకాయలో నెయ్యి చందంలా తయారయ్యింది. నేరం చేసిన వారిని దండించకుండా అధికార పార్టీ నేతలు, వారి ప్రధాన అనుచరులు చెప్పి నట్లే నగరంలోని పోలీస్‌స్టేషన్లలో ఎస్ఐలు నడుస్తున్నారు. రెండు, మూడు, ఆరు, రూరల్ పోలీస్‌స్టేషన్ల పరిస్థితి మరీ ఘోరంగా వుంది. రెండవ నగర ఎస్ఐ రామారావును అధికార పార్టీ నేతలే నెల్లూ రుకు రప్పించారు. ఈ స్టేషన్‌లో ప్రతి నిత్యం ఏదో ఒక పంచాయతీ జరు గు తుంది. జిల్లా లోనే అధిక ఆదా యం గల స్టేషన్ కూడా ఇదే. పాత రోజుల్లో ఈ స్టేషన్‌లో తెలుగు నేత ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి చెప్పిందే వేదం. ప్రస్తుతం పరిస్థితి మారింది. 27 డివిజన్ కార్పొరేటర్ సన్నపురెడ్డి పెంచలరెడ్డి కనుసైగలతో కేసులు నడుస్తున్నాయి. దీంతో పెంచలరెడ్డి కార్యాలయాన్నే రెండవ నగర పోలీస్‌స్టేషన్‌గా ఈ ప్రాంతీయులు చెప్పుకొంటుంటారు. మూడవ నగర ఎస్ఐ సురేష్‌కుమార్ నగరంలో వెన్నెముక లేని ఎస్ఐలలో మొదటి స్థానంలో నిలుస్తారు. రైల్వేస్టేషన్ ముంగిట దొంగతనం జరి గినా, కపాడిపాళెంలో చిన్నపాటి రచ్చ జరిగినా ఎమ్మెల్యే ఇంటి నుంచి ఫోన్ వచ్చాక ఎఫ్ఐఆర్ నమోదు చేయను వుపక్రమిస్తాడు. రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభా కరరెడ్డి, రాపూరు ఎమ్మెల్యే రామనారా యణరెడ్డి గీసిన గీత దాటడం లేదు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేసులే నమోదు కావడం లేదు. ఐదవ నగర పోలీస్‌స్టేషన్‌లోనూ కార్పొరేటర్ పెంచల రెడ్డి హవా కొనసాగుతుంది. వన్ టౌన్ ఎస్ఐ చూసేందుకు కాస్త గంభీరంగా కన పడ్డా ఆయన కూడా నగర కాంగ్రెస్ అధ్య క్షుడు చాట్ల నరసింహారావు ఫోన్ ననుస రించి పని చేస్తున్నట్లు చెప్పున్నారు. ఫోర్ట్ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను నగర కార్యా లయంగా అభివ ర్ణించవచ్చు. నగ రంలోని పోలీస్ స్టేషన్లు ప్రజలకు న్యాయం చేయ డంలో బలహీన మవడంతో దళారులు రాజ్యమేలు తున్నారు.

అధికార పార్టీ వారు చెప్పిందే వేదం

నిప్పో కార్మికుల భూమి దురాక్రమణ

నెల్లూరు నిప్పో ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు యాజమాన్యం 1990లో ఇచ్చిన నివేశన స్థలాలను కల్లూరుపల్లి వాసులు దురాక్రమించారు. దర్జాగా వ్యవ సాయం చేసి పంట పండించుకొంటు న్నారు. ఐదారేళ్లుగా ఈ తంతు కొనసా గుతూనే వుంది. నిప్పో యాజమాన్యం తమ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు స్వంత గూటిని సమకూర్చాలన్న సంక ల్పంతో పిఎఫ్ ఖాతాలో 3,500 రూపా యలు పట్టుకొని; కల్లూరుపల్లిలో సర్వేనెం బరు 10/9102 5Aతో పాటు మరో రెండు సర్వే నెంబర్లలో 450 మందికి

కొరవ 11వ పేజీలో

'మెగా' గురక పెడుతుంది

నెల్లూరులోని ఇంటెలిజెన్స్ పోలీసులు తమ విధి నిర్వహ ణలో పూర్తిగా విఫలమవుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కళ్లు, చెవులుగా పనిచేయాల్సిన సెంట్రల్, స్టేట్ ఇంటెలిజెన్స్ విభాగాల్లో ఒక డిఎస్పీ, ఇద్దరు సిఐలు, ఇద్దరు ఎస్ఐలు, 12 మంది హెడ్‌కానిస్టేబుళ్లున్నారు. రహస్య సమాచారాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపి ఉపద్రవాలకు ఉపశమనాలు కనుగొనేలా చేయడం వీరి విధి. రాజకీయ పార్టీలు చేయబోయే కార్యక్రమాలు, ప్రజా సంఘాలు చేపట్టే ధర్నాలు, రాస్తారోకో

ఇంటెలిజెన్స్ తీరిది

సమాచారం ఎప్పటికప్పుడు ఈ శాఖలో పనిచేసే వారు పైస్థాయి అధికారులకు పంపిస్తుండాలి. కాని నెల్లూరు ఇంటెలిజెన్స్ పోలీ సులు మాత్రం ఈ సమాచారాలన్నింటిని సాయంత్రం ఏదో ఒక పత్రికా కార్యాలయానికి వచ్చి సేకరిస్తున్నారు. కలెక్టరేట్, గాంధీబొమ్మ, కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపి, సిపిఎం కార్యాల యాల బీట్ చూసే కంట్రిబ్యూటర్ల దగ్గర కూర్చొని వివరాలు వ్రాసు కొని పైఅధికారులకు పంపుతున్నారు. ఈ శాఖలో పనిచేసే పలు

కొరవ 11వ పేజీలో


నర్సింగ్ స్కూల్‌లో వసతులేవీ?

నెల్లూరు నగరంలో నడుస్తున్న నర్సింగ్ స్కూళ్లలో కనీస సౌకర్యాలు కరువవ్వడంతో పాటు సరైన విద్యా బోధన జరగడం లేదు. నర్సింగ్ స్కూళ్లను పర్యవేక్షించాల్సిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు లంచాలు పుచ్చుకొని ఈ వ్యవహారాలను చూసీ చూడ నట్లు వదలి వేయడం వల్ల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నాయి. నెల్లూరులో పదికి పైగా నర్సింగ్ స్కూళ్లు నడు స్తున్నాయి. వీటిలో ఎఎన్ఎం, బిఎస్సీ నర్సింగ్ కోర్సులున్నాయి. ఎఎన్ఎం కోర్సు చదవను పదవ తరగతి పాసవ్వాలి. 18 నెలల పాటు చదవాలి. స్టాఫ్ నర్స్ కోర్సు చేరను బిఎస్సీ పాసవ్వాలి. మూడేళ్లు చదవాలి. ఎఎన్ఎం కోర్సుకు 20వేలు, నర్సింగ్ కోర్సుకు 50వేలు నర్సింగ్ స్కూళ్లు డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. తెలుగు

అమ్మాయిలకు ఎంత కష్టం

వారి కంటే నెల్లూరులోని నర్సింగ్ స్కూళ్లలో కేరళ, పంజాబీ యువతులు జాస్తి. చిన్నపాటి బిల్డింగ్‌లో ఈ నర్సింగ్ స్కూళ్లు నడుస్తున్నాయి. అక్కడే బోధన. అనుభవం లేని వారితోనే క్లాసులు చెప్పిస్తున్నారు. హాస్టల్‌లోని ఒక్కో రూములో పది మంది వుండాల్సి వస్తుంది. బ్యాచ్‌కు 40 మంది వుండాల్సింది; ఎక్కువ మందిని కుక్కేస్తున్నారు. నర్సింగ్ స్కూల్ నిర్వాహకులు ప్రాక్టికల్స్, ఇతర మార్కులను ఆశగా చూపించి విద్యార్థుల చేత నానా నీచపు పనులు చేయిస్తున్నారు. వీటిని తట్టుకోలేక ఇప్పటి వరకు ఈ నర్సింగ్ స్కూళ్లలో చదువుకొనే 10 మందికి పైగా విద్యార్థినులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఇక్కడి వ్యవహారాలు బయట పడ కుండా నిర్వాహకులు పోలీసులు, వైద్య ఆరోగ్య శాఖాధికారులను

కొరవ 11వ పేజీలో



తృతీయ వర్ధంతి

అనురాగ ఆప్యాయతలకు మారుపేరైన మీరు మా నుండి భౌతికంగా దూరమై 3సం॥లు గడిచాయి. మీ పవిత్ర ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ మాగుంట మీహిధర్‌రెడ్డి

జనన: 22-1-1956

మరణం: 29-5-2003

కుటుంబ సభ్యులు

కలహాల కాపురమే కడతేర్చింది

నెల్లూరు ఉమ్మారెడ్డిగుంట ప్రాం తంలో దగదర్తి ఎమ్మార్వో శ్యామలమ్మను భర్త పెట్రోల్ పోసి నిప్పంటించి చంపడం వెనుక కుటుంబ కలహాలే కారణమని పోలీసు విచారణలో తేలింది. ప్రేమించి పెళ్లి చేసుకొన్న ఎమ్మార్వో శ్యామలమ్మ, ఆమె భర్త లైబ్రేరియన్ వెంకయ్యల మధ్య అంతస్తులు పెరిగే కొలదీ అంతరాలు పెరిగాయి. కోటకు చెందిన శ్యామలమ్మ ఉదయగిరి ఎమ్మార్వో కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తూ అక్కడి లైబ్రరీలో అటెం డర్‌గా పనిచేసే వెంకయ్యను ప్రేమించి పెళ్లి చేసుకొంది. శ్యామలమ్మ తల్లి కూడా ప్రేమించి పెళ్లి చేసుకొన్న ఆదర్శవంతు రాలు. వెంకయ్య దళితనాయకుడు. వీరికి

అయ్యో... పాపం శ్యామలమ్మ

ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఎమ్మార్వో అయ్యాక తన భార్య వ్యవహార శైలి మారిం దనేది వెంకయ్య ప్రధాన ఆరోపణ. ఇంటికి ఎవరైనా వచ్చినప్పుడు తనకు పరిచయం చేయక పోవడం; తన కులస్తుడిని గాక శ్యామలమ్మ తల్లి కులస్తుడితో కుమార్తెను ప్రేమ పెళ్లికి ప్రోత్సహించడం వెంకయ్యకు కోపాన్ని తెప్పించాయి. దీంతో భార్యా భర్తల మధ్య గొడవలు జరిగి మాటలు లేకుండా పోయాయి. శ్యామలమ్మ ఇంట్లో వంట చేసినా వెంకయ్యకు పెట్టేది గాదు. ప్రతి రోజు మురళీకృష్ణలో భోంచేసి వచ్చే వెంక య్యకు ఒకరోజు జ్వరం వచ్చి క్రింది మీద అయ్యాడట. భార్య మీద కసితో బాలాజీ నగర్‌లో ఒక మహిళతో వివాహేతర సం

కొరవ 11వ పేజీలో

జిల్లా వార్తలు

తిప్ప దొంగలతో తిప్పలెన్నెన్నో?

కవురాళ్లతిప్ప దొంగలకు దొంగ తనాలు చేయడం కొత్త కాదు. కాని ఈ మధ్య మరీ జంకు లేకుండా దొంగతనాలు చేస్తున్నారు. 19తేది తెనాలికి చెందిన జింకల సుధాకర్‌రెడ్డి రైలులో ప్రయాణం చేస్తూ కావలిలో దిగాల్సింది, బిట్రగుంటలో దిగారు. అక్కడి నుంచి కావలిలోని తన మిత్రునికి ఫోన్ చేశారు. ఆయన స్నేహితుడు గునుపాటి శ్రీనివాసులు రాత్రి 11.30 సమయంలో మోటారు సైకిల్‌పై వచ్చి అతన్ని తీసుకొని వెళ్తుండగా ఇద్దరు తిప్పదొంగలు ఇద్దర్నీ కొట్టి సెల్‌ఫోన్లు, నగదు దోచుకొన్నారు. వీరిద్దరిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. బిట్రగుంట ఎస్‌ఐకు తరచూ బయట ప్రాంతాలకు డ్యూటీలు వేస్తున్నారు. ఎఎస్‌ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లంటే తిప్ప దొంగలకు లెక్కలేదు. రాజకీయ నాయకుల అండదండలు మూలంగా తిప్ప దొంగలు పేట్రేగిపోతున్నారు.

కీలకం కానున్న కొమ్మి

ఉదయగిరి నియోజక వర్గంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పరిస్థితులెలా వున్నా వారి రాజకీయ భవితవ్యాన్ని నిర్ణయించడంలో మాత్రం ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు

పోలీసంటే లెక్కలేదు

నిర్ణయం కీలకం కానుంది. ఉదయగిరి నియోజక వర్గ పరిధిలోకి వచ్చే వింజమూరు, మర్రిపాడు మండలాల్లోని ఆత్మకూరు అసెంబ్లీ నియోజక వర్గంలోని గ్రామ పంచాయతీలు వుండడమే దీనికి కారణమనవచ్చు. వింజమూరు మండలంలోని చంద్రపడియ, బుక్కాపురం, మర్రిపాడు మండలంలోని డిసి పల్లి, పొంగూరు, కేతిగుంట, పి.కంద్రిగ గ్రామ పంచాయతీలు, ఆయా మండలాల నేతల భవితవ్యాన్ని నిర్ణయించటంలో నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నాయి. ఈ పంచాయతీలపై ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడికి తిరుగులేని పట్టుంది. గ్రామస్థాయి ఎన్నికల్లో వర్గాలు, కులాలు, బంధుత్వాలు, జయాపజయాలను ప్రభావితం చేస్తుంటాయి. అయితే కొమ్మిని ముఖ్యమంత్రి స్ట్రాంగ్ ఎమ్మెల్యేననడం ఆయనతో కలిసి పనిచెయ్యమని కాంగ్రెస్ నేతలకు సూచించడంతో, మేకపాటి అనుచరులు కొమ్మి అనుచరులతో కలిసి పనిచేయక తప్పేట్లు లేదు. అధికార పార్టీకి దగ్గరవ్వడం వల్ల ఇంకాస్త అభివృద్ధి పనులు చేస్తానని కొమ్మి తన అనుచరులకు నమ్మబలుకుతున్నారు. కొమ్మి మనస్ఫూర్తిగా పనిచేస్తే ఉదయగిరి నియోజక వర్గంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తిరుగుండక పోవచ్చు.

తొరవ 8వ పేజీలో

ఓసిలకే బుచ్చి 'బొచ్చె'

త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బుచ్చి మండలంలోని కీలకమైన మూడు రాజకీయ పదవులు ఆగ్రవర్ణాలకే రిజర్వ్ అయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. ప్రస్తుతం బుచ్చి జడ్పీటీసిగా పుట్టా ధనలక్ష్మి (దేశం), మండలాధ్యక్షునిగా ఏటూరి శివరామకృష్ణా రెడ్డి (కాంగ్రెస్), సర్పంచ్‌గా టంగుటూరి మల్లికార్జునరెడ్డి (దేశం) వ్యవహరిస్తున్నారు. వీరంతా అగ్ర కులస్తులే. కొత్తగా సేకరించిన జనాభా లెక్కలలోనూ మండలంలో ఎక్కువ మంది ఓసిలున్నట్లు స్పష్టమయ్యింది. మండలంలో 72,566 మంది జనాభా వుండగా, వీరిలో 56,360 మంది ఓటర్లు. వీరిలో ఓసిలు 19,395 మంది, ఎస్టీలు 7,981 మంది, ఎస్సీలు 13,250 మంది, బిసిలు 15,734 మంది వున్నట్లు ఎన్నికల జాబితాలు సిద్ధం చేశారు. బుచ్చి టౌన్‌లో 24,404 మంది జనాభా వుండగా 17,264 మంది ఓటర్లున్నారు. మండలంలో 21 ఎంపిటీసిలుండగా, బుచ్చిలోనే ఆరు స్థానాలున్నాయి. వీటిలో మొదటి ప్రాదేశికం బిసి మహిళకు, రెండు ఓసి

పోటీకి పెద్దలు రెడీ

జనరల్, మూడు ఓసి మహిళకు, నాలుగు బిసి జనరల్, ఐదు, ఆరు ఓసి జనరల్ అయ్యే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. మాజీ మండలాధ్యక్షుడు ఇప్పగుంట విజయ భాస్కర్‌రెడ్డి రెండవ ప్రాదేశికం నుంచి పోటీ చేయవచ్చుంటున్నారు. తెలుగుదేశం పార్టీ

తొరవ 8వ పేజీలో

పన్ను వేయాలన్నా లంచాలే!

కావలి మునిసిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతుంది. ఏ చిన్న పని చేయాలన్నా సిబ్బంది చేతులు తడపక తప్పడం లేదు. పట్టణంలోని కొత్త భవనాలకు, ఖాళీ స్థలాలు, యజమానులు మారిన గృహాలకు పన్ను విధింపులో మునిసిపల్ సిబ్బంది ప్రజలను దోచుకొంటున్నారు. అడిగినంత లంచమిస్తే పన్ను తక్కువగా వేస్తారు. లేకుంటే నెలల తరబడి తిప్పుకొని కట్టలేనంత పన్ను విధిస్తారు. గతంలో పన్ను ఎక్కువ చెల్లిస్తున్న యజమానులకు పన్ను తగ్గించడం, మాఫీ చేయడం వంటి పనులు లంచమిస్తే జరిగిపోతుంటాయి. మునిసిపల్ కమిషనర్‌కు రెవెన్యూ విభాగంలో చేస్తున్న తప్పుడు పనులన్నీ తెలుసు. కాని ఆయన ఎందుకు మౌనంగా వుంటున్నారో అర్థం కావడం లేదు. ఎసిబి దాడి చేశాక కూడా కావలి మునిసిపల్ అధికారులు మారలేదు.

సిఎంకు చెప్పుకోండి - అధికార్ల బరితెగింపు!

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంటే ఇరిగేషన్ ఇంజనీర్లకు భయం, భక్తి లేకుండా పోయింది. ముఖ్యమంత్రి జిల్లాలో తొలిసారిగా శంకుస్థాపన చేసిన

కావలి మునిసిపాలిటీలో ఆగని అవినీతి

పాలవాగు చెరువు నిర్మాణంలో లొసుగుల విషయమై ఆయకట్టు రైతులు, ఇంజనీర్లు కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తే ముఖ్యమంత్రికి వెళ్లి చెప్పుకోమని సలహా యిస్తున్నారు. ఉదయగిరి నియోజక వర్గంలోని వెంగంపల్లి సమీపంలో నిర్మిస్తున్న ఈ చెరువు వల్ల నెర్దనం పాడు, భీమవరం, వడ్డిపాళెం, పోలిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వర్షాకాలంలో వెలుగొండలు, బొగ్గేరు నుంచి అతివేగంగా ప్రవహించే నీరు పాలవాగు మీదుగా వృధాగా వెళ్లిపోతుంది. ఇక్కడ చెరువు నిర్మాణం కోసం బాధిత గ్రామాల రైతులు ఎన్నో ఏళ్లుగా పోరాడగా ముఖ్యమంత్రి రైతుల కోరికను సాకారం చేసేందుకు ఉపక్రమించారు. అయితే ఆయకట్టు నిర్ధారణ, అదనపు తూము నిర్మాణం విషయంలో తలెత్తిన స్పర్ధల వల్ల రైతుల్లో ఏర్పడ్డ కీచులాట కాంట్రాక్టర్లకు వరమైంది. రైతులను విడగొట్టి వారిలో నోరున్న వారికి నజరానా సమర్పించి తమకు అనుకూలం చేసుకొనే పనిలో కాంట్రాక్టర్ వుండగా అధికారులు అతనికి సహకరిస్తున్నారు. జిల్లాలోని ఉన్నతాధికారులు ప్రదర్శిస్తున్న

తొరవ 8వ పేజీలో

జి.పి. స్కూళ్ల అభివృద్ధికి 100 కోట్లు

రాష్ట్రంలో జిల్లా పరిషత్ యాజమాన్యంలోని స్కూల్ భవనాల రిపేర్లకు 302 కోట్ల రూపాయలు మంజూరు చేయమని కోరగా రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు మంజూరు చేసిందని చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ చెప్పారు. 19తేది డక్కిలి మండలం దేవులపల్లి, వడ్డిపల్లి పంచాయతీలలో 4.40 లక్షల రూపాయలతో నిర్మించిన మూడు జిల్లా పరిషత్ పాఠశాలల తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రి మాట్లాడుతూ దేవులపల్లి పంచాయతీలో గత రెండేళ్లలో 30 లక్షల రూపాయల వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. దేవులపల్లి, వడ్డిపల్లి నుంచి రావూరు రోడ్డుకు కలిపే లింకు రోడ్డుకు 2.70 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. దేవులపల్లి, వడ్డిపల్లి జిల్లా పరిషత్ స్కూలులో అదనపు గదుల నిర్మాణం కోసం 32 లక్షల రూపాయల నాబార్డు నిధులకు ప్రతిపాదనలు పంపామన్నారు. గూడూరు ఆర్డీఓ కత్తి సుబ్రహ్మణ్యంరెడ్డి, డిఎస్పీ దేవదానం, వెంకటగిరి మునిసిపల్ ఛేర్మన్ అల్లం చంద్రమోహన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


రాజ్యలక్ష్మమ్మ వెల్లడి

దేశంలో ఉత్సాహం కాంగ్రెస్‌లో నిరుత్సాహం

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి చేరనుండడంతో బుచ్చి రెడ్డిపాళెం మండల రాజకీయాలు తారుమారయ్యాయి. కాంగ్రెస్ శిబిరంలో నిరాశ, నిస్పృహలు చోటు చేసుకోగా తెలుగుదేశంలో ఉత్సాహం వెల్లివిరుస్తుంది. బుచ్చి రెడ్డిపాళెం మండలం ఆది నుంచి కాంగ్రెస్‌కు కంచుకోట. మేనకూరు గోపాల కృష్ణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి మండలంలో పార్టీని పోషించి, గట్టి పునాదులు వేశారు. గత పంచాయతీ ఎన్నికల సమయంలో మేనకూరు సీతయ్య వేసిన తప్పటడుగు బుచ్చిలో కాంగ్రెస్ మట్టి కరిచేలా చేసింది. వింజమూరు వెంకటేశ్వర్లు, షేక్ షాహుల్ మాత్రం ఇప్పటికీ కాంగ్రెస్ కోసం కష్టపడుతూనే వున్నారు. అధికారం వచ్చాక వీధికో నాయకుడు పుట్టుకొచ్చినా వీరెవరికీ ప్రజల్లో పట్టులేదు. తెలుగుదేశం పార్టీకి బుచ్చిలో నాయకులకు కొదవలేదు. బెజవాడ ఓబులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉక్కాల రాజేశ్వరమ్మ, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, కావలి

తొరవ 8వ పేజీలో

ఉత్తరక్రియలు



మంచికి మారుపేరుగా నిలచి,
అందరికీ ఆప్యాయతను రెండాలు పంచిపెట్టి
మా అభివృద్ధికి కారకులైన

శ్రీ చిట్టమూరు దశరథరామిరెడ్డి గారు

ప్రధాన కార్యదర్శి, జిల్లా VAO's అసోసియేషన్

19-5-2006తేది స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

తేది 2.6.06 శుక్రవారం రాత్రి	శిలాప్రతిష్ఠ
తేది 3.6.06 శనివారం ఉదయం	ఎత్తురేవు (పెద్దకర్మ)

మనుబోలు మండలంలోని కొండుపాళెం గ్రామంలోని మా స్వగృహమునందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

అశ్రునయనాలతో...

భార్య: **చిట్టమూరు నరసమ్మ**

కుమారులు - కోడళ్లు

చిట్టమూరు నరసారెడ్డి - సుజన

చిట్టమూరు శ్రీనివాసరెడ్డి - మృదుల

మనుమలు - మనుమరాండ్రు

శ్రీహర్ష, విష్ణు, మోహిత్, రోషిణి.

ఫోన్: 08621 - 227545, సెల్: 94418 63708

సంతాప సభ: తేది 3.6.06 ఉదయం 9-30 గం॥లకు రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ దేవళ్ల దశరథరామిరెడ్డి ఆధ్వర్యమున కొండుపాళెం గ్రామంలో జరుగును.

నెల్లూరు ముచ్చట్లు

[illegible]

ముఖ్యమంత్రి రాక

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ నెల 28తేది సంగం గ్రామానికి వస్తున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్‌లో సంగం చేరుకొని 116 కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగం బ్యారేజి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడి, భోంచేసి 2.30గంటలకు ఇక్కడ నుంచి బయలుదేరుతారు.

జూన్ 3తేది కూడా ముఖ్యమంత్రి మళ్లీ నెల్లూరు రానున్నారు. ఆ రోజు 424 కోట్లతో నిర్మించ తలపెట్టిన సోమశిల – స్వర్ణముఖి లింకు కాల్వల పనులను రాపూరులో ప్రారంభిస్తారు. అనంతరం నెల్లూరులో 'లాయర్' వారపత్రిక కొత్త కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని రాత్రికి ఇక్కడే బస చేస్తారు. 4తేది పెన్నా డెల్టా ఆధునీకరణ పథకానికి భూమి పూజ చేసి, నెల్లూరు విఆర్ కాలేజీలో ఏర్పాటు చేసే రైతు సదస్సులో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమాల్లో కొన్ని మార్పు చేర్పులుండవచ్చు.

ఇంజనీరింగ్ కాలేజీల దోపిడీ

జిల్లాలోని ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు తమ కాలేజీల్లో చేరిన విద్యార్థులను రకరకాల ఫీజుల పేరుతో పీక్కుతింటున్నాయి. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తికాక మునుపే, రెండో సంవత్సరానికి ట్యూషన్ ఫీజు కట్టమని బలవంత పెడుతున్నాయి. ఈ మొత్తం కట్టకుంటే మొదటి సంవత్సరం పరీక్ష ఫీజు కట్టించుకోమంటున్నాయని విద్యార్థులు లబోదిబోమంటున్నారు. బ్యాంకు రుణాలతో చదువుకొనే విద్యార్థులకు మొదటి సంవత్సరం ఫలితాలొచ్చాక ఆ మార్కులలిస్ట్ చూసి, రెండవ సంవత్సరం ట్యూషన్ ఫీజును మంజూరు చేస్తారు. విద్యార్థులు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్‌లో చేరి ఆరు నెలలు కాక మునుపే రెండవ సంవత్సరం ఫీజుల చెల్లింపుకు ఒత్తిడి తేవడం దారుణం. జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాల అత్యాశకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

జెనీవాకు పనబాక

కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి 24తేది జెనీవా వెళ్లారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేసే ప్రపంచ ఆరోగ్య సదస్సులో పాల్గొంటారు. 27తేది తర్వాత స్వదేశానికి వస్తారు.

హౌస్ కమిటీ రాక

రాష్ట్రంలోని క్రిస్టియన్ ధార్మిక సంస్థలు, విద్యాసంస్థల ఆస్తులు దురాక్రమణలను విచారించి, విముక్తి కల్పించేందుకు ఏర్పాటైన అసెంబ్లీ హౌస్ కమిటీ 30, 31తేదీల్లో నెల్లూరులో పర్యటిస్తుంది. 30తేది క్రిస్టియన్ సంస్థల ప్రతినిధులు, జిల్లా కలెక్టర్‌తో ఈ కమిటీ సమావేశమవుతుంది. అనంతరం దురాక్రమణలకు గురైన ఆస్తులను స్వయంగా వెళ్లి పరిశీలిస్తుంది. కమిటీ సభ్యులు 30తేది రాత్రి నెల్లూరులోనే బస చేసి 31తేది ఒంగోలు బయలుదేరి వెళ్తారు.

అమ్మ ఆక్షన్ సేల్ & ఫర్నిచర్స్
Imported Model కాట్స్, బీరువాలు, కలర్ టీవీలు, 5 సీటర్ ఫోమ్ ఓక్ సోఫాసెట్ 3X6, 4X6, 5X6, 6X6 టేక్ ఉడ్ మోడల్ కాట్స్, డ్రెస్సింగ్ డైనింగ్ కంప్యూటర్ టేబుల్స్, ఐరన్ రాక్స్ ప్రతి ఆదివారం 4గం.కు ఆక్షన్. అమ్మ అన్నా కొనాలన్నా సంప్రదించండి.
రాఘవ సిటి కాంప్లెక్స్ రోడ్డు, నెల్లూరు.
ఫోన్: [illegible], సెల్: [illegible]

ఉదయగిరి వాసుల మరణం

ఉదయగిరి మండలం దాసరిపల్లె వద్ద 21తేది జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదు మంది ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉదయగిరి నుంచి ప్రయాణీకులతో దుత్తలూరుకు వెళ్తుండిన జీపును ఆర్టీసి బస్సు ఢీకొనడంతో దాసరిపల్లెకు చెందిన సయ్యద్ అహ్మద్ అలీ (31), సయ్యద్ ఖాదర్ మొహిద్దీన్ (60), నాయబ్ రసూల్ (65), బండారు సుధాకర్ (42) అక్కడికక్కడే మృతి చెందారు. రమేష్‌రెడ్డి (18) అనే వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలొదిలాడు.

చెముడుగుంట వద్ద రోడ్డు ప్రమాదం

నెల్లూరు శివారు ప్రాంతమైన చెముడుగుంట వద్ద 20తేది రాత్రి స్కూటర్‌పై వెళ్తుండిన ఇద్దరు వ్యక్తులను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. జిల్లా కోర్టులో వుద్యోగి బాలిరెడ్డి, ఆయన స్నేహితుడు రమణ మద్యం సేవించి స్కూటర్ నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకొన్నారు.

బీద మస్తానరావుకు పెద్ద గుర్తింపు

బిఎంఆర్ గ్రూపు సంస్థల అధిపతి, అల్లూరీయుడు బీద మస్తానరావుకు మంచి గుర్తింపు లభించింది. ఆయనను 11వ పంచవర్ష ప్రణాళికలో మత్స్యశాఖ వర్కింగ్ గ్రూప్‌లో సభ్యునిగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలో నడిచే పథకాలు, 11వ పంచవర్ష ప్రణాళికల్లో లక్ష్యాలను సమీక్షించి, మార్పు చేర్పులను సూచిస్తుంది. రాష్ట్రంలో రొయ్యలసాగు, హార్బర్లు, హేచరీలు, మార్కెటింగ్‌తో బాటు, మత్స్యకారుల అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కారానికి మార్గం సుగమం చేస్తుంది. కమిటీ సభ్యునిగా 2012 వరకు మస్తాన్‌రావు కొనసాగుతూ మత్స్యశాఖకు తన వంతు సేవలందించవచ్చు. రాష్ట్రం నుంచి ఈ కమిటీలో మస్తాన్‌రావు ఒక్కడే సభ్యుడు. ఎంత ఎదిగినా ఒదిగి వుండే విశిష్ట లక్షణం మస్తాన్‌రావు సొంతం. ఈ పదవిలో ఆయన రాణించి రొయ్యల రైతులకు చేదోడు, వాదోడుగా వుండాలని ఆకాంక్షిస్తున్నాం.

మండల స్థాయిలో సమస్యలు పరిష్కరించండి

మండల స్థాయిలో వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని కలెక్టర్ రవిచంద్ర సలహా ఇచ్చారు. 22తేది కలెక్టర్ బంగళాలో స్పెషల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం జరిపారు. మండల స్థాయి అధికారులు టీమ్ స్పిరిట్‌తో పనిచేయడానికి స్పెషల్ ఆఫీసర్లు కృషి చేయాలన్నారు. 29తేది జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో అన్ని శాఖల అధికారులు కోఆర్డినేషన్ మీటింగ్ పెట్టుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో అభివృద్ధి పనులు, ప్రగతి పనులు సమీక్షించాలన్నారు. గ్రామాల్లో ప్రాథమిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.

చెట్టెక్కిన వివేకానందరెడ్డి

నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి చిత్ర విచిత్ర విన్యాసాలు నగర ప్రజలకు సుపరిచితమే. 24తేది నెల్లూరు వేణుగోపాల్‌నగర్‌లో మరో సరికొత్త విన్యాసం చేశారాయన. ఈ ప్రాంత వాసులకు ఇళ్ల స్థలాల పట్టాలు, పింఛన్లు పంపిణీ చేయను వెళ్లిన ఆయన చెట్టెక్కి కూర్చొన్నారు. నెల్లూరు ఎమ్మార్వో భాస్కర నాయుడు, కార్పొరేటర్లు భానుశ్రీ, సంక్రాంతి కళ్యాణ్, తాటి వెంకటేశ్వర్లు, మునాఫ్‌లు ఈ పట్టాలు, పింఛన్లు పంపిణీ చేసే వరకు చెట్టు మీద కూర్చొనే వుండి, కార్యక్రమం అయ్యాక దిగివచ్చారు. ఈ మధ్య మీసాలు తీసేసి ప్రత్యేకంగా కనిపిస్తున్న వివేకానందరెడ్డి ఈ చేష్టతో నగర ప్రజలకు బాగా నవ్వు తెప్పించారు.

ఎంసెట్‌లో నారాయణకు ర్యాంకుల పంట

ఎప్పటి మాదిరిగానే ఈ యేడాది ప్రకటించిన ఎంసెట్ ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయి ప్రథమ, ద్వితీయ ర్యాంకులను నారాయణ విద్యా సంస్థలలో చదివిన ప్రతీక్ అగర్వాల్, శేషపవన్ స్వంతం చేసుకొన్నారు. ఈ ర్యాంకులే గాక ఇంజనీరింగ్‌లో వందలోపు 30 ర్యాంకులు నారాయణ విద్యార్థుల స్వంతమయ్యాయి. మెడికల్ విభాగంలోనూ 16, 56తో పాటు 1200 ర్యాంకులలోపు 125 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు.

కార్పొరేటర్ కళ్యాణ్ దౌర్జన్యం

నెల్లూరు నాల్గవ డివిజన్ కార్పొరేటర్ సంక్రాంతి కళ్యాణ్; ఇక్కడ నుంచే వెలువడే స్టేట్ లీడర్ పక్ష పత్రిక ఎడిటర్ సర్వేపల్లి రామ్మూర్తిపై 24తేది రాత్రి ఎసి సెంటర్‌లో దౌర్జన్యం చేశారు. కళ్యాణ్ తన డివిజన్‌లో పెన్షన్ల సొమ్ము స్వాహా చేశారని పత్రికలో వ్రాసినందుకు ఈ దాడి చేసినట్లు రామ్మూర్తి మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రామ్మూర్తి బలహీనుడు, బ్రాహ్మణుడు కావడంతో కళ్యాణ్ ఈ దాడికి తెగబడినట్లుంది. మంచి రాజకీయ భవిష్యత్తు ముందున్న కళ్యాణ్ దౌర్జన్య పోకడలు మానుకొంటే మంచిది.

మరణం

మంచి మనిషి, అందరికీ తలలో నాలుకలా మెలిగే జిల్లా విఎటల సంఘం ప్రధాన కార్యదర్శి చిట్టమూరు దశరథ రామిరెడ్డి 19తేది స్వగ్రామం కొండుపాళెంలో మరణించారు. గత ఏడాదే అక్కంపేట విఎటగా పదవీ విరమణ చేశారాయన. కొండుపాళెం సహకార సంఘం అధ్యక్షునిగా, వీరంపల్లి ఉపసర్పంచ్‌గా, వడ్లపూడి, వీరంపల్లి, అక్కంపేట మునసబుగా గతంలో పనిచేశారు. 1995 నుంచి విఎటి సంఘ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. మూడుసార్లు ఉత్తమ విఎటిగా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి పొందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. మరణానంతరం కుటుంబ సభ్యులు, దశరథరామిరెడ్డి నేత్రాలను దానం చేశారు. వీరి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

రమణాచారి

మొదటి పేజీ కొరవ

చూసిన రమణాచారి, అది ఇప్పట్లో వీలయ్యేట్లు కన్పించక పోవడంతో, కుమార్తె ప్రసూతి సేవ నెపంతో అమెరికా విమానం ఎక్కేశారు. తనకు వేరే పోస్టింగ్ ఇచ్చే వరకు, మరొక నాలుగు నెలలైనా అక్కడే వుంటాను తప్ప, సమాచార శాఖకు తిరిగి రావడం తనకు ఇష్టం లేదని ముఖ్యమంత్రికి చెప్పి వెళ్లాడట. ఆయన అలుకను సిఎం ఎట్లా స్వీకరిస్తాడో వేచి చూడాలి.

ముఖ్యమంత్రి

మొదటి పేజీ కొరవ

మంత్రి సరే అనడంతో ఇరిగేషన్ శాఖ రూపు రేఖలు మారిపోయాయి. సమారియా రాకకు కూడా ఆయన గతంలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ కావడమే కారణమట.

కానీ ఆయన అన్ని ప్రాజెక్టుల ఫైళ్లను కెలికి పెట్టడంతో పాటు, రూల్ బుక్ ప్రకారం అన్నీ నడవాలి అని నిర్దేశిస్తుండడంతో ప్రాజెక్టుల నిర్మాణం ఎక్కడిది అక్కడ ఆగి పోతున్నది. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు గగ్గోలు పెడుతున్నారు. ఆ ప్రాజెక్టులలో పనులు కూడా నిలిచిపోయాయి. పరిస్థితి చేయి దాటి పోతున్నదని అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి, దాన్ని తిరిగి ఎట్లా దారికి తేవాలో అర్థం కాక తల పట్టుక కూర్చొని వున్నాడిప్పుడు.

కరెంట్ షాక్

మొదటి పేజీ కొరవ

చేశాడు.

దాన్ని చదివిన సాధారణ జనానికే కాదు, తతిమా మంత్రులకు కూడా మతి పోయినంత పనైంది. 24 గంటలు కరెంట్ ఇవ్వాలంటే, అందుకు తగినంత వుత్పత్తి జరగాలి. రాత్రికి రాత్రి వీలయ్యే పనికాదు. ఒకవేళ ఎక్కడో ఒక దగ్గర నుంచి కొన్నా, సరఫరా చేయడానికి యంత్రాంగం కావాలి. గృహ వినియోగం, వ్యవసాయ వినియోగాలకు విడివిడిగా లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి. కనీసం పది వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెడితే తప్ప పూర్తయ్యే పని కాదది. అందుకు చంద్రబాబునాయుడు ఎంతో ప్రయత్నం చేశాడు. కానీ నిధులు దొరకలేదు. ఇప్పుడు కూడా ట్రాన్స్‌కో దగ్గర అన్ని నిధులు లేవు. అప్పులు తెచ్చినా, లైన్ల వ్యవస్థను మార్చడానికి కనీసం మూడు నాలుగేళ్ల సమయం పడుతుంది. ఇవన్నీ ఆలోచించకుండా షబ్బీర్ ఆలీ ఆ ప్రకటన ఎందుకు చేసినట్లు? అంత సంచలనాత్మక నిర్ణయం ప్రకటించడానికి ఆయనకు అధికారమెక్కడిది? ముఖ్యమంత్రికి తెలియకుండా జరిగే పనా అది?

ఆ వుద్దేశంతోనే రోశయ్య గారు క్యాబినెట్ సమావేశంలో నేరుగా ముఖ్యమంత్రినే ప్రశ్నించాడు. దానికి ఆయన నుంచి వచ్చి సమాధానం పెద్ద నవ్వు మాత్రమే. ఆ నవ్వునెట్లా అర్థం చేసుకోవాలో అర్థం కాక, మంత్రులకు మరొకసారి మతి పోయింది.

పంచాయితీ ఎన్నికలలో జనాన్ని ఆకట్టుకోవడానికి ముఖ్యమంత్రి సలహాతోనే షబ్బీర్ అలీ ఈ ప్రకటన చేశాడన్నది స్పష్టం. అయితే దానిపై వచ్చిన వ్యాఖ్యానాలు, వెటకారాలు చూసి వెనక్కు తగ్గారు. అయితే ఇందులో తన ప్రమేయం వుందన్న సంగతి బయట పడకుండా చూడడం కోసం ముఖ్యమంత్రి నెపం మొత్తం షబ్బీర్ ఆలీ మీదకు నెట్టి, ఆయన్ను క్యాబినెట్ సమావేశానికి గైర్హాజరు కమ్మని సలహా ఇచ్చారట. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం పెద్ద ప్రమాదం తప్పి పోయిందని సంతోష పడుతున్నారు. ఎన్నికల వరకైనా సరే 24 గంటల పాటు కరెంట్ ఇవ్వమని తమ మీద ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి తెస్తే ఏమి చేయాలా అని మల్లగుల్లాలు పడుతుండినారు వారు. ఆ ప్రమాదం లేక పోవడంతో గట్టిగా ఊపిరి పీల్చుకున్నారు.

కెసిఆర్

మొదటి పేజీ కొరవ


ఎంతో శ్రమ, ఎంతో వుద్యమం, పోరాటం చేస్తే తప్ప సాధ్యం కాని ప్రత్యేక రాష్ట్రం వంటి సమస్యను ఉత్తుత్తి ప్రకటనలు, బూటకపు హామీలతో సాధించి వేయవచ్చునని జనాన్ని నమ్మించ చూడడం కెసిఆర్ చేసిన రెండో అతి పెద్ద తప్పు. తెలంగాణాకు సంబంధించిన గడువులన్నీ ఆయన పెట్టినవే. ఇప్పుడు అవి దాటి పోతున్నాయని ఆందోళన చెందుతున్నదీ ఆయనే. ఒక రకంగా వెనుదిరిగి చూడక దానికి వీలు లేని చివరి అంచుకు తనను తాను నెట్టుకుంటూ పోయాడు.

ఇప్పుడేమి చేయాలి? టిఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు – దుగ్యాల శ్రీనివాసరావు, జయప్రకాష్‌రెడ్డి, శారారాణి – కాంగ్రెస్‌లో చేరిపోయారు. మనసు కాంగ్రెస్‌లో, మనుషులు టిఆర్ఎస్‌లో అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఎట్లైనా కెసిఆర్ చేత సస్పెన్షన్ వేటు వేయించుకోవాలన్నది వారి ప్రయత్నం. అది జరిగితే, టిఆర్ఎస్‌తో అధికారికంగా బంధాలు తెంచుకోవచ్చు. వీరితో కలిసి ప్రయాణించడానికి మందాడి సత్యనారాయణ, నారాయణ రావు పటేల్ వంటి మరి కొంతమంది వాకిట్లో నిలబడి వున్నారు. సోనియాగాంధీ వద్ద కెసిఆర్ ఏదో సాధించుక వస్తాడేమో, తొందర పడడం ఎందుకు అని ఎదురు చూడడమే వారిప్పుడు చేస్తున్న పని. సోనియా నుంచి ఏదో ఒక ప్రకటన చేయిస్తే సరి, లేకుంటే టిఆర్ఎస్ ముక్క చెక్కలయి పోయే పరిస్థితి కళ్లకు కట్టినట్లు కన్పడిపోతున్నది. అదే జరిగితే కెసిఆర్ రాజకీయ భవిష్యత్తుకు శాశ్వతంగా తెరపడి పోయినట్లే లెక్క. మరొకసారి తెలంగాణా జిల్లాలలో పార్టీని పునర్నిర్మించడం సాధ్యమయ్యే పనేకాదు. జనంలో ఇప్పటికే నమ్మకం పోయింది. మరొకసారి వారి వద్దకు వెళ్తే ఛీకొడతారే తప్ప, చెప్పిన మాటలు విని సరే అనరు.

కేంద్రం నుంచి తాము రాజీనామా చేస్తామని బెదరిస్తే సోనియాగాంధీ ఏదో ఒకటి చేయవచ్చునేమో అని ఒక ఆశ. అయితే ఐదుగురు ఎమ్పీలు ప్రక్కకు తప్పుకున్నంత మాత్రాన యుపిఏకు వచ్చే లోటేమీ లేదు. ఎన్నికలలో కలిసిన కూటమి, చివరి వరకు విడిపోకుండా నడపాలన్నకోరికతో ఇంతకాలం సోనియా గాంధీ వీరి ఆగడాలు భరిస్తూ వచ్చింది. ఒక పెద్ద రాష్ట్రంలోని తన స్వంత పార్టీని కాదని, ఐదుగురు ఎమ్పీల బ్లాక్‌మెయిలింగ్‌కు ఆమె లొంగిపోక పోవచ్చు.

ఏ రకంగా చూసినా టిఆర్ఎస్ పరిస్థితి కుడితిలో పడిన ఎలుక చందంగా వుంది. వారిక బయట పడడం కలలోని మాట.

సంస్మరణ



జననం
21.9.1918

మరణం
29.5.1997

శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి గారు

మాజీ శాసనమండలి సభ్యుడు

పరమ పదించి 29.5.2006 తేదీ నాటికి తొమ్మిది సంవత్సరాలు పూర్తవుతాయి

తొమ్మిదవ వర్ధంతి

సందర్భంలో వారి పవిత్రాత్మకు శాంతిని కలుగజేయమని

భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కుటుంబ సభ్యులు

నీచ దిగ్భాగం దుర్మార్గుల నివాసం!

ఎస్.కృష్ణ చెన్నై

* *నీచ దిగ్భాగం అంటే ఏమిటి? దాని ప్రభావాలేలా వుంటాయి?*

ఒక దిక్కును రెండు సమ భాగాలు చేసినపుడు ఈశాన్యం, తూర్పు, ఉత్తరాల్లో ఉచ్చం. అలాగే దక్షిణ, పశ్చిమాల్లో నైరుతి నీచం. ఈ భాగాన్నే నీచ దిగ్భాగం అంటారు. ఈ ప్రాంతాల్లోని వారు చెడు ప్రవర్తన గలిగి దుర్మార్గులై వుంటారు.

డా॥శ్యామలరావు కర్నూలు

* *మిద్దె పైన పెంకుల గది ఉత్తర, దక్షిణాలు వంగేలా వేశాము.*

పైన శ్లాబు ఉత్తరం వైపు మాత్రమే పల్లంగా వుండాలి. మోడల్ ఆల్బమ్ మీరు చూడలేదా?

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 5532337

4వ వీధి, గాయత్రినగర్

ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

ఎం.శేషగిరిరావు నెల్లూరు

* *ఇద్దరన్నదమ్ములకు కలిసి 33 అంకణాల స్థలం వుంది. దాన్ని ఎలా విభాగించుకోవాలి?*

స్థలం తూర్పు, తూర్పు రోడ్డు వుంది గాబట్టి పెద్దతను దక్షిణం వైపు, చిన్నవాడు ఉత్తరం వైపు ఇల్లు నిర్మించుకొని ఎవరి సింహ ద్వారానికి ఎదురుగా వారు గేటు నిర్మాణం చేసుకోవాలి.

వి.నుజాతారెడ్డి గూడూరు

* *తూర్పు, ఉత్తరాలు సమానంగా వదలి ఇల్లు కట్టాము. ఎవ్వరూ బాడుగకు చేరడం లేదు.*

తూర్పు, ఉత్తర స్థలాల మధ్య 2:1 తేడా వుండాలి. ఇంట్లో కూడా నైరుతి దోషాలున్నాయి.

ఓసిలకే బుచ్చి

5వ పేజీ కొరవ

లోకి వస్తున్న ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డిని జడ్పీటీసి అభ్యర్థిగా నిలబెట్టే సూచనలు కనపడుతున్నాయి. ఆయనకు పోటీగా మండలాధ్యక్షుడు శివరామకృష్ణారెడ్డిని కాంగ్రెస్ తరపున పోటీకి నిలబెట్టవచ్చు. ప్రతిష్టాత్మకంగా భావించే బుచ్చి సర్పంచ్ సీటులో కూర్చోబెట్టను మాజీ సర్పంచ్ డాక్టర్ మోహన్‌బాబు తన సతీమణిని సిద్ధం చేస్తుండగా, తెలుగుదేశం తరపున టంగుటూరి మల్లికార్జునరెడ్డి తన సతీమణిని నిలబెట్టను పావులు కదుపుతున్నారు. ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి తెలుగుదేశం వైపు రావడంతో బుచ్చి మండల రాజకీయం అనూహ్యంగా మారిపోయింది.



పేద పిల్లలకు గుండె ఆపరేషన్లు చేయిస్తున్న చిన్నారి హార్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ కె.వి.రత్నంకు 10వేల రూపాయల విరాళాన్నందిస్తున్న మాజీ ఉప లోకాయుక్త మేనకూరు మోహనరామిరెడ్డి.

వి.సుభద్రారెడ్డి అనంతపురం

* *వాస్తు నిర్మాణంలో లోపాలు లేవని అందరూ చెప్పారు? ఈ మధ్య సర్ప దోష పూజ కూడా చేశాము. అయినా వారు లేరు!*

మీ ప్లానులో నైరుతి లోపం వుంది. అది నిరుతి - రాక్షస స్థానం. అందువల్ల మరణం సంభవించింది. సర్పదోష నివారణ పూజ ఏ శివాలయంలోనైనా చేసుకోవచ్చు.

కె.రోహారమణి బెంగళూరు

* *ఆగమ నిర్మాణం, స్థల మహత్యంలలో దేన్ని బట్టి దేవుడికి పీఠాన్నుంది?*

శిల్పంలో దోషం లేనపుడు పూజా విధానం వల్ల మూలం శక్తివంతమవుతుంది. ఆగమ నిర్మాణం చాలా సంపూర్ణంగా నిలుస్తుంది.

గ్రామాలను అభివృద్ధి పరిచింది కొందరే!

సర్పంచ్‌లు శ్రద్ధగా పనిచేస్తే గ్రామాల రూపురేఖలు మారిపోతాయనవచ్చు. బుచ్చి మండలంలోని 15 పంచాయతీల్లో ఐదు పంచాయతీల సర్పంచ్‌లు తమ ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గట్టి కృషి చేశారు. మండలంలో 15 పంచాయతీల్లో 10 పంచాయతీలు తెలుగుదేశం చేతిలో వుండగా రెడ్డిపాళెం, చెల్లాయపాళెం, నాగమాంబాపురం పంచాయతీలు కాంగ్రెస్ చేతిలో వున్నాయి. దామరమడుగు, పెనుబల్లి గ్రామాలు సిపిఎం చేతిలో వున్నాయి. బుచ్చిరెడ్డిపాళెం సర్పంచ్ టంగుటూరి మల్లికార్జునరెడ్డి, పవ్వేరు సర్పంచ్ చిరమన ఆంజనేయులు, ఇస్కపాళెం సర్పంచ్ పామూరు శ్రీనివాసులు, దామరమడుగు సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, పెనుబల్లి సర్పంచ్ వెంకయ్య తమ పదవీ కాలంలో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరిపించడంలో కృతకృత్యులయ్యారనవచ్చు. ఈ ఐదుగురు మళ్లీ పోటీ చేసినా ప్రజలు వీరికి పట్టం కడతారు. చెల్లాయపాళెం, కట్టుబడిపాళెం, రేబాల సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టలేదు. పాత సర్పంచ్‌లలో పలువురు మళ్లీ పోటీ చేయాలని ఉత్సాహ పడుతున్నా ప్రజలు మాత్రం వీరిని తిరస్కరించేట్లున్నారు.

పెంచలకోన రెడ్డి జన సేవా సంఘం

పుణ్యక్షేత్రం పెంచలకోనలోని రెడ్డి జన సేవా సంఘం కార్యవర్గ ఎన్నిక 22తేది జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన సర్వసభ్య సమావేశానికి 400 మంది సభ్యులు హాజరయ్యారు. అధ్యక్షునిగా కడప జిల్లాకు చెందిన రెండ్ల సుబ్బారెడ్డిని, కార్యదర్శిగా నెలబల్లి రామచంద్రారెడ్డిలను ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా నాగులగుంట జయమ్మ (తెగచర్ల), చలమల గరుడారెడ్డి (బద్వేల్), సానా పెంచలరెడ్డి (కోడూరు), ప్రభాకరరెడ్డి (కడప), సహకార్యదర్శిగా బండి శ్రీనివాసులురెడ్డి (నెల్లూరు), రమణారెడ్డి (దాచూరు), కోశాధికారిగా చీర్ల శ్రీనివాసులురెడ్డి (కలువాయి)లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన 18 విశ్రాంతి గదులను ప్రారంభించారు. మరో 50 గదులను నిర్మించాలని తీర్మానించారు. ప్రస్తుతం శనివారం నిర్వహిస్తున్న అన్నదానం ప్రతిరోజు జరిగేలా చర్యలు చేపడతామని సంఘం కార్యదర్శి రామచంద్రారెడ్డి చెప్పారు.

అప్రెంటీస్ ఉపాధ్యాయులకు సెలవులు

రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అప్రెంటీస్ ఉపాధ్యాయులకు జీఓ నెం. 40 ప్రకారం సెలవులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్యాజువల్ లీవు 15 రోజులు, ఎస్‌సిఎల్ 7 రోజులు, ఇఎల్ 6 రోజులు, అర్ధ జీతం సెలవులు 20, మెటర్నిటీ సెలవులు 120 రోజులుగా మంజూరు చేస్తూ ప్రభుత్వం ఎంఇఓ, హెడ్మాస్టర్లకు ఆదేశాలిచ్చింది.

లంచాలే

5వ పేజీ కొరవ

ఉదాసీన వైఖరి వల్ల సిఎం జిల్లాలో మొట్ట మొదట శంకుస్థాపన చేసిన కోటిన్నర రూపాయల పని తాలూకు మొత్తాన్ని ఉట్రఉడియంగా మింగను ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి ఈ వ్యవహారాన్ని పరిశీలించాల్సి వుంది.

100 కోట్లు

5వ పేజీ కొరవ

వెంకటేశ్వర్లు, సర్పంచ్ మల్లారెడ్డి వంటి నాయకులున్నారు. గోవర్ధన్‌రెడ్డికి వీరందరినీ సమన్వయం చేసుకొని పనిచేసే సమర్థత వుంది. గోవర్ధన్‌రెడ్డి పార్టీలో చేరారో లేదో వవ్వేరు బ్యాంక్ కాంగ్రెస్ చేజారుతుంది. దీనివల్ల పంచాయతీ, ఐడీటీసి, ఎమ్మీటీసి ఎన్నికల్లో బుచ్చిలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయను అల్లారు ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి కష్టపడక తప్పదు.



హైదరాబాద్‌లో స్థిరపడ్డ నెల్లూరీయుడు చెన్నారెడ్డి వేణుగోపాలరెడ్డి కుమార్తె స్రవంతి, సుధాకర్‌రెడ్డిల వివాహం కావలి విశ్వోదయ బాలికల పాఠశాలలో 17తేది ఘనంగా జరిగింది.

అష్టాదశ పురాణాలలో 'కవిమారన'కు స్థానం!

ఇతిహాసాలలాగే అష్టాదశ పురాణాలు ఖ్యాతి కెక్కాయి. కవి మారన రాసిన 'మార్కండేయ చరిత్ర'కు స్థానం దక్కింది.

మారన కవిత్వానికి ముగ్ధుడైన శ్రీనాథ మహాకవి తన పూర్వ కవిస్తుతిలో మారనను బహుథా శ్లాఘించాడు.

మారన నెల్లూరు మండల నివాసి. ఆర్వేల నియోగి బ్రాహ్మణుడు. అందువల్ల మంత్రి శబ్దం ఈ వంశం వారికి ప్రాప్తించింది. మార్కండేయ పురాణం సంస్కృతానికి అనువాదం.

తిక్కన పద్యాలు మారనకు ప్రాణం. నిత్యం మననం వల్ల తిక్కన కవిత్వానికి బింబ ప్రతిబింబాలుగా చాలా చోట్ల తిక్కన కవిత్వ శిల్పం, శైలి మారన కవిత్వంలో చోటు చేసుకున్నాయి.

ఇంతకూ తిక్కనకూ, మారనకూ వున్న సంబంధం ఏమిటంటే మారన తిక్కనకు ప్రియ శిష్యుడు.

మారన పీఠికలో తిక్కన వ్యక్తిత్వాన్నీ, కవిత్వాన్ని తన శిష్యరికాన్ని చక్కగా విపులీకరించాడు. తిక్కనకు సమకాలికుడై సరస్వతీ పుత్రుడనీ, తిక్కన సోమయాజి వరప్రసాద లబ్ధుడనీ పేర్కొనబడ్డాడు.

అష్టాదశ పురాణాలలో సప్తమ స్థానాన్ని పొందిన మార్కండేయ చరిత్రకు ఓ ప్రత్యేకత వుంది. అదేమంటే సంస్కృతంలోని సంశయాస్పదమైన కథలకూ, కథనాలకూ సంపూర్ణ ఆమోద యోగ్యమైన పరిష్కారాన్ని చూపడం మార్కండేయ చరిత్రలో మదాలసకు వలయాశ్వుల కథ, మానినీ, రాజ్యవర్ధనుల కథ మొదలైన కథలు పాఠకులు ఉత్సుకతతో చదివేలా చేస్తాయి.

ఈ కావ్యాన్ని మారన కాకతి సేనాని గన్నయ్యకు అంకితం ఇచ్చాడు.

నెల్లూరు చోళులకు, కాకతీయులకు గణపతి కాలం నాటి బలీయమైన సంబంధ, బాంధవ్యాలుండేవి.

కాకతి గణపతి సహాయ సహకారాలే లేకపోతే నెల్లూరు మనుమసిద్ధి అంతకాలం రాజ్యాన్ని ఏలేవాడు కాదు. ఆ తర్వాత రుద్రమదేవి, ప్రతాపరుద్రుడి కాలంలో కూడా ఈ సంబంధ, బాంధవ్యాలే కొనసాగాయి.

సాహిత్య పరంగా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే తిక్కన పద్యాలను, శిల్పాన్ని మారన అనుకరిస్తే, మారన కవితా మధురిమకు ముగ్ధులై ఆయన కవిత్వ పోకడలను అల్లసాని పెద్దన మనుమ చరిత్రలోనూ, ప్రౌఢకవి మల్లన రుక్మాంగద చరిత్రలోనూ, మట్ల అనంత భూపాలుడు బహుశాశ్వ చరిత్రలోనూ అనుసరించారు. మారన మహాకవి అని చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యాధారాలు మరేం కావాలి?

మారన కవి, గన్నయ్య సేనానిని గురించి రాస్తూ 'చతుర్థ కుల వంశాబుధి సోముడనీ, అవక్ర విక్రమ పరాక్రమోపేతుడని, కాకతి ముఖ్య సేనాధ్యక్షుడనీ వర్ణించాడు.

మారన గురువు తిక్కన - తండ్రి పేరు కూడా తిక్కనామాత్యుడే!

తిక్కనకు కాకతీయులతో వున్న సంబంధాలను బట్టి మారన సేనాని గన్నయ్యకు గ్రంథాన్ని అంకితమివ్వగలిగాడు.

మారన కవిత్వం లలితంగానూ, హృదయ జన మనోరంజకంగా వుంటుంది. కథనాన్ని నడిపించడంలో మారన మంచి దిట్ట. అలా కొనసాగుతున్న కథనంలో శిల్పం ఏ మాత్రం తగ్గదు.

తిక్కన పీఠం

పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

మారన మార్కండేయ పురాణానికి అతని శిష్యులు వేయి ప్రతులు తయారు చేయించారని స్థానిక చరిత్రలు చెబుతున్నాయి.

ప్రతాపరుద్రుడ్ని ఢిల్లీ చక్రవర్తి బంధించి తీసుక వెళుతుండగా, ప్రతాపుడు మధ్యలో ఆత్మహత్య చేసుకున్నాడు. కాకతి పాలన కూడా అంతటితో అంతమయిందనే చెప్పాలి. కాకతీయులలో అంతర్గత శత్రుత్వాలు ఎక్కువ అందువల్లే రాజ్యపతనం చెందిందని డా॥శ్యామ్‌కుమార్ చోప్రా వంటి చరిత్రకారులు అభిప్రాయపడ్డారు.

కవి మారన తన చరమాంకాన్ని నెల్లూరు మండలంలోనే గడిపాడని తెలుస్తోంది.

ఏది ఏమైనా ఒక్క కావ్యంతో మహాకవులతో సమంగా కీర్తి విఖ్యాతులను ఆర్జించిన మారన అదృష్టవంతుడనే చెప్పాలి!

సినిమా

పారితోషికంలో 'ముద్దుల్లే'

ఒకనాటి అందగత్తెలు తామేమీ తక్కువేం తినలేదని నిరూపిస్తున్నారు. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకీ లాంటి పెద్ద హీరోలతో హీరోయిన్‌లుగా చేసినా తాము వారికంటే ఏం తక్కువంటూ ప్రశ్నిస్తున్నాము. ప్రస్తుతం ఆ హీరోలు నేటికీ హీరోలుగా చేస్తున్నా వీరు మాత్రం వారి అమ్మలు, అక్కలుగా చేయాల్సి వస్తుంది. వీరంతా కొత్తగా వచ్చే హీరోలకు అమ్మ, అక్కలుగా నటిస్తున్నారు. 'నా అల్లుడు'లో ఎన్టీఆర్‌కు అత్తగా రమ్యకృష్ణ నటించినా, 'అల్లరిరాముడు'లో నగ్మా సేమ్‌రోల్ వేసినా అంతా భారీ పారితోషికాల కోసమే. ప్రస్తుతం రోజా, మధుబాల, జయ


హీరోలకు ఏం తక్కువంటున్నారు

ప్రద అదే లైన్‌లో వున్నారు. జయసుధ ముందుగానే నిర్మాతలకు చెప్పేసే తన పారితోషికంతో పాటు తన ట్రస్ట్‌క్కూడా కొంత సాయం చెయ్యమంటోంది. అంటే ఇది ఇన్‌డైరెక్ట్ పారితోషికమన్న మాట. ప్రస్తుతం మధుబాల, రోజా మినహా అందరూ హీరోయిన్‌లకు ధీటుగా పారితోషికాన్ని అడుగుతున్నారు. దీనికి నిర్మాతలు ఒప్పుకోవడం లేదు.

ఒక తీర్మానానికి వచ్చిన త్రిష

త్రిషకు ఇటీవలే ఒక వింత అనుభవం ఎదురైంది. చెన్నైలో

తొరవ 11వ పేజీలో



'భీమ'లో విక్రం, త్రిష

కమల్ వలలో కమలిని

హీరో కమలిహాసన్ ఎవరినైనా లైన్‌లో పెట్టగలడు. కమలినీ ఒక లెక్కా కమలినీని, కమల్ లైన్‌లో పెట్టడం వెనుక పెద్ద కథ వుంది. కమలినీ ముఖర్జీ ఆశలన్నీ 'గోదావరి' చిత్రం పైనే పెట్టుకుంది. ఇది కమల్‌తో నటించే దివ్యభారతి చిత్రానికి హెల్ప్ అవుతుందనే ఆశిస్తోంది. కానీ కమల్ హాటింగ్‌లో కమలినీ కొంత గందరగోళం సృష్టించిందని గుసగుసలు వినిపించాయి. తన చిత్రంలో కొంచెం ఒయ్యారాలు ఒలకబోయమని చెబితే తాన లాంటి వాటిని దూరమని తెగేసి చెప్పిందట. స్కర్ట్, షార్ట్ వేసుకుని నటించడం తన అభిమతం కాదని గద్దించిందట. ఆ నిర్మాతలకేం తెలుసు

వళ్లు చూపమని సలహా

కమలినీ జాగింగ్ వెళితే షార్ట్‌తోనే వెళ్తుంది, బయట ఏదైనా ఫంక్షన్స్‌కు హాజరు కావాలంటే స్కర్ట్స్‌లోనే వస్తుందని. ఇటీవలే 'గోదావరి' ఆడియో ఫంక్షన్‌కు కూడా స్లీవ్‌లెస్ జాకెట్ వేసుకుని వచ్చి సెంట్రల్ అట్రాక్షన్ అయ్యిందని, కమలినీ ప్రవర్తన సినిమాల్లోకి, బయటికి చాలా తేడాగా వుంటుంది. అందుకే సకలకళా వల్లభుడైన కమల్‌హాసన్, కమలినీకి కొన్ని టిప్స్ చెప్పాడట. పది కాలాల పాటు పరిశ్రమలో వుండాలంటే కొంచెం ఒళ్ల చూపాలని హితబోధ చేశాడట. నీకంటే పెద్దవాళ్లే చేశారని చెప్పేసరికి ఆమె సరేనందట. అన్నీ 'ఆనంద్'లాంటి సినిమాలు దొరకవు గదా మరి!

ఖరీదైన సినీ కూలీలు

తారల జీతాలు నిజంగానే ఆకాశాన్నంటుతున్నాయి. తమ పారితోషికం కాక డిస్ట్రిబ్యూషన్ రైట్స్ అడిగే స్టార్‌లూ వున్నారు. ఇవి లెక్కలోకి రానివి. ప్రస్తుతం సూపర్‌స్టార్ రజనీకాంత్ పారితోషికమే సూపర్‌స్టార్‌లా వుంది. ఆయన అందరికంటే ఎక్కువ జీతం తీసుకునే కూలీ. ప్రస్తుతం ఆయన రేటు 25 కోట్లు మాత్రమే. కానీ రజనీ 10 కోట్లను మాత్రమే తీసుకుని మిగతావి పూర్

నెం.1 రజనీకాంత్

టెక్నీషియన్స్, పేదరికంలో మగ్గే నటీనటుల కోసం నిర్మాతలను ఇవ్వమని అడుగుతారు అదే రజనీలో స్పెషల్. చెన్నై సమాచారం ప్రకారం పారితోషికంలో రజని తర్వాతి స్థానం కమల్‌హాసన్‌ది. కమల్ పారితోషికం 6కోట్లు. విజయ్ పారితోషికం 5కోట్లు. తిరుప్పాచ్చి, శివకాశీ చిత్రాల తర్వాత అతని రేటు పెరిగింది. ఇక

తొరవ 11వ పేజీలో

శృంగార నవ మల్లిక

మల్లికా షెరావత్ పేరు వింటేనే యువత గుండెల్లో గుబులు పుడుతుంది. బాలీవుడ్ నుంచి దిగుమతై ఇతర భాషల్లో తన అందాల్ని ఆరబోస్తోంది. జాకీచాన్‌ని కూడా లైన్‌లో పెట్టిన మల్లికాకు వీళ్లంతా ఒక లెక్కా అని బాలీవుడ్‌లో బాహాటంగానే ఈమెపై కామెంట్స్ వస్తూనే వున్నాయి. ఒకరి అవకాశాలు మరొకరు ఎగరేసుకు పోయే బాలీవుడ్‌లో మల్లికా తక్కువేం తినలేదు. తన వయ్యారాలతో సుభాష్‌గై కొత్త చిత్రంలో అవకాశాన్ని కొట్టేసింది. తాజాగా మణిరత్నం రూపొందిస్తున్న 'గురు'లో మరింతగా తన పరువాలను పరిచింది. దాదాపుగా న్యూడ్‌లో వున్న ఆమె ఫొటోలను ఓ పత్రిక ప్రచురించింది. మల్లికా మరో మార్లిన్‌మన్రో అని కాప్షన్ కూడా పెట్టింది. ఎందుకంటే ఓ దశలో మల్లికా తనకు ఆమె ఆదర్శమని చెప్పింది కూడా. మన్రో ధరించిన దుస్తుల్లాంటివి ధరించాలనుకున్నానని 'కిస్‌కిస్‌కి కిస్మత్' చిత్రం షూటింగ్‌లో చెప్పింది. తెలుగు చిత్రంలో త్వరలో నటించనున్న మల్లికా ఇండస్ట్రీని సిల్క్ స్మితలాగా ఒక్క ఊపు ఊపుతుందేమో చూడాల్సిందే మరి.

నిరాడంబరంగా కృష్ణ కుమార్తె నిశ్చితార్థం

సూపర్‌స్టార్ కృష్ణ తృతీయ కుమార్తె ప్రియదర్శిని పెండ్లి జరగబోతుంది. విజయ

తొరవ 11వ పేజీలో

తను సెక్స్ మెను

తెలుగులో బాలకృష్ణ సినిమా 'వీరభద్ర' పుణ్యమా అని హీరోయిన్ తనుశ్రీదత్తా నిలదొక్కుకుంది. ఇటీవల ఆమెను సెక్స్ విషయమై మీ అభిప్రాయం ఏంటని అడిగితే... మానసిక సామర్థ్యాన్ని ఎంతగానో పెంచుతుంది. సో... మానవ జీవితంలో సెక్స్‌కు చాలా ప్రాధాన్యత వుందంటూ ఒక చిన్నపాటి ఉపన్యాసాన్ని దంచింది. ఇది అనుభవంతో చెబుతున్నారా అంటే ఒక్కసారి కోపంగా

లోగుట్టులన్నీ చెబుతోంది

చూసి... వెంటనే నవ్వి శారీరక కోరిక మగాళ్లకు అవసరం. ఆడవాళ్లకు విలాసం అని ఆశ్చర్యపర్చింది. ఎంతైనా బాలీవుడ్ బొమ్మగదా..?

మీరాజాస్మిన్‌ను పక్కకు నెట్టిన గోపిక

మీరాజాస్మిన్, పృథ్వీ కాంబినేషన్‌లో లెనిన్ రాజేందర్ ఓ

తొరవ 11వ పేజీలో

పవన్ 'బంగారం' కావాలి

పవన్‌కళ్యాణ్ నటించిన 'బంగారం' సినిమా ఆంధ్ర మినహా తమిళనాడు బోర్డర్‌లో గానీ, చెన్నై తమిళనాడు చుట్టుప్రక్కల గానీ విడుదల చేయనందుకు నిర్మాత ఎ.ఎం.రత్నంను పవన్ అభిమానులు నిలదీశారు. రత్నం మటుకు... నేను స్వర్గచిత్ర బేనర్‌కు తమిళ హక్కులు అమ్మేశాను. విజయ్ హీరోగా అది రీమేక్ అవుతోందని చెప్పాడు. పైగా తమిళనాడులో ఏ తెలుగు సినిమా ఇక ప్రదర్శించకూడదని ఒక రూల్ అమలు కానుందనే విషయాన్ని చెప్పాడు. కానీ అంతకు ముందే చెన్నైలోని సత్యం థియేటర్‌లో బంగారం చిత్రం ప్రదర్శించేందుకు అడ్వాన్స్ తీసుకున్న రత్నం తిరిగి ఇచ్చేశాడు. మీరేదైనా చెప్పండి... పవన్ 'బంగారం' తప్పితే వేరే బంగారం చూడమని తమిళనాడులో స్థిరపడ్డ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అంటున్నారు.

ఆరు సెంటిమెంట్

సెంటిమెంటును పుట్టినిల్లయిన చలన

తొరవ 11వ పేజీలో

గిలిగింతలు పెట్టిన 'కితకితలు'

"కితకితలు" అనగానే ఇది హాస్యరస ప్రధాన చిత్రమని అనుకోక తప్పదు. నవ్వటం భోగం, నవ్వించడం యోగం. నవ్వలేక పోవటం రోగం. ఈ సూత్రాన్ని దృష్టిలో వుంచుకొని ప్రముఖ దర్శకుడు ఇవివి సత్యనారాయణ హాస్యాన్ని విరజిమ్మే చిత్రాలు రూపొందిస్తున్నారు. హాస్యాన్ని పంచటంలో ఒక ప్రత్యేకతను సాధించాడు. వినోదాత్మక దర్శకుడుగా పేరుగాంచాడు. తాజాగా తన బాణీలో "కితకితలు" చిత్రం నిర్మించాడు. రెండున్నర గంటల పాటు నిరంతరాయంగా నవ్వించడమే లక్ష్యంగా పెట్టుకొని, కితకితలు అన్న పేరు తెరమీద కనిపించినప్పటి నుంచి శుభం కార్డు తెర మీద పడే వరకు ప్రేక్షకులను నవ్వించాడు. ప్రేక్షకుల మెప్పు పొందాడు.

చిత్రసీమలోని హాస్యనటులందరూ ఈ చిత్రంలో నటించారు. వీరు ఒకటి, రెండు సీన్లలో కనిపించినా బాగా నవ్వించారు. చిత్రం ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు ప్రతి సన్నివేశంలో వినోదం వెదజల్లటంలో లక్ష్మీపతి, కృష్ణ భగవాన్ల ప్రధాన పాత్ర పోషించారు. ఈ చిత్రంలో పాటలు లేవు. ఏకబిగిన సాగే హాస్యానికి అడ్డు తగులుతాయన్న వుద్దేశంతో పాటలు పెట్టినట్టు లేదు. కాని సన్నివేశాలకనుగుణంగా కథ విగువు చెడకుండా కొన్ని పాపులర్ గీతాలు వినిపిస్తాయి.

దర్శకుడు తన బాణీలో తన అభిప్రాయాలను, ఊహలను విస్తరింపజేసి

చిత్ర సమీక్ష

గిద్దలూరుగోపాలరావు

ప్రతి పాత్ర చేత, ప్రతి సన్నివేశంలో హాస్యం ఒలికింప జేశాడు. సంభాషణా పరంగా గూడా హాస్యం పండించాడు. పాత్రోచితంగా, సన్నివేశపరంగా మాటలు వ్రాయబడ్డాయి. సంభాషణలను దర్శకుడు మరో ఆరుగురు రచయితలు వ్రాశారు. తెలుగు భాషలో వున్న చమత్కారాలను వినియోగించుకొని బోలెడంత వినోదాన్ని పుట్టించారు.

మనిషికి కావలసింది శరీరాకృతి కాదు, మనసు తీరు అనే అంశం మీద కథ తీర్చబడింది. హాస్యం కోసం సన్నని భర్త, లావు భార్యల పాత్రలను సృష్టించారు. రాజబాబు (నరేష్) సన్నగా వుంటాడు. తనలాగే సన్నగా, అందంగా వున్న అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటాడు. కాని అతని తల్లితండ్రులు బలవంతంగా బాగా డబ్బున్న, లావుగా వున్న సౌందర్య (గీతాసింగ్)ను కట్టబెడతారు. భార్య లావుగా వుండటంతో ఆమెతో కలిసి మెలిసి వుండడు. కాని భార్య మాత్రం అతన్ని మనసారా ప్రేమిస్తుంది. రాజబాబు సన్నగా, సున్నితంగా వున్న రంభ (మధుశాలిని) అనే అమ్మాయిని ప్రేమిస్తాడు.

తొరవ 11వ పేజీలో

మెరవని తారక రత్నం

ఒకప్పుడు చలన చిత్ర రంగాన్ని శాసించిన ఎన్టీఆర్; చెట్టు పేరు చెప్పుకొని కాయలమ్ముకుందామనుకున్న మనవళ్ల పరిస్థితి అటు ఇటుగా వుంది. ముఖ్యంగా తారక రత్నను హీరోగా చేయాలనే కసితో ఆ కుటుంబమంతా ఏకమై 12 చిత్రాలకు శ్రీకారం చుట్టారు. బహుశా గిన్నీస్‌బుక్ రికార్డ్ కోసం అయి వుంటుందనుకున్నారు చాలామంది. దాదాపు 5 చిత్రాలు చేసినా ఆయనకు సరైన గుర్తింపు రాలేదు. ఇక లాభం లేదని మిగిలిన ప్రాజెక్టులన్నీ వెనక్కు వెళ్లిపోయాయి. విజయం కోసం పోరాడిన సైనికుడి పరిస్థితి తారక రత్నది. హీరోగా అతని కెరీర్ ముగిసినట్లేనని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి.

SONY Xplod MP3 with 2 YEARS WARRANTY
CAR ZONE
EXTRA FITTING SHOW ROOM
Opp: పెట్రోల్ బంకు, తరెంటు ఆఫీసు సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు-4.
Ph: 5529991, 2309790, Cell: 94406 91303

వారఫలాలు

తేది 27-5-2006 నుంచి 2-6-2006 వరకు మీనంలో రాహువు; మేషంలో శుక్రుడు; వృషభంలో రవి, బుధులు; 31 తేది నుంచి మిథునంలో బుధుడు; కర్కాటకంలో శని, కుజులు; కన్యలో కేతువు; తులలో గురువు; వృషభ, మిథున, కర్కాటక రాశులలో చంద్రుడు సంచరిస్తారు.



మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

వృత్తి, వ్యాపార రంగాలలో రాబడి పెరుగుతుంది. ఆర్థికాభివృద్ధికి అవకాశాలు లభిస్తాయి. కొత్త వ్యాపారాలు, కాంట్రాక్టులు, క్రయవిక్రయాలు జరుపుతారు. అనుకున్న పనులు సాధించుకోవడానికి బాగా శ్రమ పడతారు. శుభకార్యాలలో పాల్గొంటారు. సాంకేతిక ఉద్యోగార్థుల ప్రయత్నాలు, శుభకార్య నిర్ణయాలుంటాయి. ఉద్యోగులకు అధికారుల అనుకూలత బాగుంటుంది. వారాంతంలో ఉద్యోగ, వ్యాపారాలలో చిన్న చిన్న సమస్యలుంటాయి. కాని వాటిని అధిగమిస్తారు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.



వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

వృత్తి, వ్యాపారాలలో ప్రథమార్ధం రాబడి బాగుండి, ద్వితీయార్ధం తగ్గుతుంది. వారాంతంలో ఖర్చులు అదనంగా పైన బడతాయి. ఉద్యోగ వర్గాలకు బాధ్యతలు ఎక్కువగా వుంటాయి. స్థాన మార్పులుంటాయి. కొత్త ఆలోచనలను ఉపయోగపడే విధంగా మలుచుకొంటారు. ప్రభుత్వ అధికార వర్గాల సహకారం బాగుండి, గుర్తింపు, పలుకుబడి పెరుగుతుంది. పెట్టుబడులు, షేర్లలో జాగ్రత్త అవసరం. హామీలు, అప్పులివ్వడం మానుకోవాలి. కోర్టు వ్యవహారాలు, పెండింగ్ తగాదాలు రాజీకి వస్తాయి.



మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

వృత్తి, వ్యాపారాలలో డబ్బువ రంగా ఇబ్బందులుంటాయి. అయినా ఏదో విధంగా డబ్బు సర్దుబాటవుతుంది. కుటుంబ సభ్యులు, సహచరులతో విభేదాలు రాకుండా జాగ్రత్త పడాలి. పెట్టుబడులు, స్పెక్యులేషన్ వ్యవహారాలలో పునరాలోచన అవసరం. అనుకున్న పనులలో కొద్ది జాప్యముంటుంది. యంత్రాలు, వాహనాలు, క్రయవిక్రయాలలో తొందరపాటు వుంటుంది. కాబట్టి తగ్గించుకోవాలి. అధికారుల వల్ల ఇబ్బందులు పడకుండా ఉద్యోగులు జాగ్రత్త పడాలి. విదేశ ప్రయాణాలు, ఉద్యోగ ప్రయత్నాలకు మంచి సంకేతాలు లభిస్తాయి.



కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)


వృత్తి, వ్యాపారాలు లాభదాయకంగా సాగుతాయి. కాని వారాంతంలో ఆర్థికంగా సమస్యలెదురవుతాయి. మీ నిర్ణయాలు ఇతరులకు బాధ కల్గిస్తాయి. అనుకున్న పనులు సక్రమంగా జరుగుతాయి. సన్నిహితులతో విభేదాలుంటాయి. జాగ్రత్తగా వుండాలి. ఆరోగ్యం స్వల్పంగా లోపిస్తుంది. ఉద్యోగులకు బదలీలు, స్థానమార్పులుంటాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. అధికార, ప్రభుత్వ వర్గాల వల్ల సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి. కుటుంబ సౌఖ్యముంటుంది. సాంకేతిక ఉద్యోగులు, వ్యాపారులు కొత్త ప్రయత్నాలు చేస్తారు. పెట్టుబడులకు సమయం కాదు.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

కొనుగోలు, క్రయవిక్రయాలలో జాగ్రత్త పడాలి. అనవసర ఖర్చులు పైన బడతాయి. ఉద్యోగులకు స్థాన మార్పులు, విధి నిర్వహణలో అధికార వర్గం వల్ల ఒత్తిడి ఎక్కువగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో రాబడి ఆశించినంత వుండదు. అనుకున్నపనులు మెలిబడుతుంటాయి. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం. సహాయపడినవారి వల్ల మాటలు పడవలసిరావచ్చు. హామీలు, రుణాలివ్వడం మానుకోవాలి. దూర ప్రయాణాలు, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. కుటుంబ సభ్యులకు అనారోగ్య బాధలుంటాయి.



కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

ఆర్థికంగా వృద్ధికరంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో రాబడి వుంటుంది. సందేహాల వల్ల ఏ పనీ ధైర్యంగా చేయడానికి నిర్ణయాలు తీసుకోలేరు. కుటుంబ సభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. అధికార వర్గాలలో పలుకుబడి బాగుండి పనులు జరుపుకొంటారు. ఉద్యోగులకు స్థాన మార్పులు, అదనపు బాధ్యతలు గాని వుంటాయి. ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరంగా చేసి అవకాశాలు పొందుతారు. వివాహ, వ్యాపార ప్రయత్నాలుంటాయి. షేర్లు, పెట్టుబడులు ఇబ్బందులు కల్గిస్తాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.

పంచాంగం

పంచాగం

28తేది ఆదివారం వాస్తు కర్తరి సమాప్తం.

ముహూర్తాలు

1తేది గురువారం సూర్యోదయానికి ముందు 4.22గంటలకు మేష లగ్నాన గృహ ప్రవేశం. గురువారం ఉదయం 8.10గంటలకు మిథున లగ్నాన వ్యాపార ఉపనయన, వివాహ, అన్నప్రాశన, అక్షరాభ్యాస ముహూర్తాలున్నాయి. జ్యేష్టమాసాన శంకుస్థాపనలు ప్రమాదకరం. పనికిరావు.

మే తిథులు

జ్యేష్ట మాస శుక్ల పక్ష

27శని అమావాస్య ఉ.10.40గం.ల వరకు
28 ఆది పాడ్యమి ఉ.9.45గం.ల వరకు
29 సోమ విదియ ఉ.9.20గం.ల వరకు
30 మంగళ తదియ ఉ.9.30గం.ల వరకు
31 బుధ చతుర్థి ఉ.10.10 గం.ల వరకు

జూన్ తిథులు

1 గురు పంచమి ఉ.11.07గం.ల వరకు
2 శుక్ర షష్టి ప.12.36గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,



తుల

(చిత్త 3,4పాదాలు,స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

రాబడి సామాన్యంగా వుంటుంది. ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడతారు. వృత్తి, వ్యాపారాలలో అవకాశాలు దెబ్బతింటాయి. అయితే వారాంతం నుంచి ఆర్థికస్థితి మెరుగు పడుతుంది. ఉద్యోగ వర్గాలకు స్థానమార్పులు, అధికారుల ఒత్తిడులుంటాయి. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలకు అనుకూల సమయం. శుభకార్యాలలో పాల్గొంటారు. సన్నిహితుల వల్ల విమర్శలుంటాయి. కుటుంబ సభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. అనుకున్న పనులకు పెద్ద ప్రయత్నం చేస్తేనే జరుగుతాయి. సమస్యలలో తలదూర్చవద్దు. పెట్టుబడులకు కొంతకాలం దూరంగా వుండాలి.



వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వృత్తి, వ్యాపారాలలో మొదట బాగుండి, వారాంతంలో మందగించి ఆదాయం తగ్గుతుంది. ఆర్థికాభివృద్ధి ప్రయత్నాలు, పెట్టుబడులు తాత్కాలికంగా విరమించుకోండి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడేటట్లు చేస్తే మంచిది. ఉద్యోగులకు అధికారుల అనుకూలత బాగుంటుంది. శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. అనుకున్న పనులు సరిగ్గా జరగక చికాకులు తెస్తాయి. కుటుంబ వ్యవహారాలలో ఇబ్బందులుండే అవకాశవుంది. రాబడి ఖర్చులు సమానంగా వుంటాయి. ఉద్యోగ ప్రయత్నాలు కొంత ఆశావహంగా వుంటాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)


అనుకున్న పనులన్నిటికీ ఆటంకాలు కలగడం వల్ల చికాకు పడతారు. ఆరోగ్యం కూడా సరిగా వుండదు. వృత్తి, వ్యాపారాలలో అవకాశాలు అందినట్లే వుండి చేజారిపోతాయి. రాబడి, ఖర్చు సమానంగా వుంటాయి. ఉద్యోగులకు స్థానమార్పులుంటాయి. అధికారులు, ప్రభుత్వం వల్ల ఇబ్బందులుంటాయి. బంధువర్గంతో కూడా కొద్ది విభేదాలు చోటు చేసుకొంటాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. వారాంతం నుంచి కొంత ఆర్థికంగా పరిస్థితి బాగుంటుంది. హామీలు, రుణాలు ఇవ్వొద్దు. కొత్త పరిచయాలు వారాంతంలో వుండి మేలు కల్గుతుంది.



మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

వృత్తి, వ్యాపారపరంగా రాబడి సంతృప్తికరంగా వుంటుంది. కాని వారాంతంలో డబ్బుకు ఇబ్బంది కల్గుతుంది. అనుకున్న పనులు అనుకున్నట్లుగా సాగుతాయి. వారాంతంలో బంధువులతో అభిప్రాయ భేదాలు రాకుండా చూసుకోవాలి. ఉద్యోగ వర్గాలకు అధికారుల సహకారం వుండి మేలు జరుగుతుంది. స్థలాలు, వస్తువులు కొనే ప్రయత్నాలుంటాయి. పిల్లల చదువులకు, ఉద్యోగ ప్రయత్నాలకు అవకాశాలు అందుబాటులోకి వస్తాయి.స్పెక్యులేషన్లు, పెట్టుబడులలో నష్టాలుంటాయి.



కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆర్థికంగా బాగుంటుంది. ప్రముఖుల సాన్నిహిత్యం, సాంఘిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పనులు అనుకూలంగానే జరిగినా డబ్బు ఖర్చు బాగుంటుంది. వృత్తి, వ్యాపారాలలో మంచి అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగులకు స్థానమార్పులు, అదనపు కార్యభారం గాని వుంటుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. అవసరానికి కొద్ది రుణం చేయవలసి రావచ్చు. ప్రభుత్వ పరంగా, అధికార వర్గాల వల్ల ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. బంధుమిత్రుల వల్ల మాటలు పడవలసి రావచ్చు. స్థిరాస్తులను సమకూర్చుకొనే అవకాశాలకై వెదుకుతారు. అప్పులతోను, మీ కంటే తక్కువ వారితోనూ జాగ్రత్తగా మెలగాలి.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

చేస్తున్న పనులు అనుకూలంగా జరుగుతాయి. కాని ఎక్కువగా మానసికాందోళన వుంటుంది. ఉద్యోగ పరంగా సహచరుల వల్ల సమస్యలు రావచ్చు. అధికారుల వల్ల పని ఒత్తిడి ఎక్కువగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో ఆదాయం బాగుంటుంది. పెట్టుబడులు, షేర్ల వల్ల నష్టాల బాధ వుంటుంది. కుటుంబ విషయాలలో అనుకూలత, సహకారం బాగుంటుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. నూతన పరిచయాలుండి మేలు పొందుతారు. బంధువులతో విభేదాలు తొలగి సర్దుబాటు చేసుకొంటారు. కొత్త వస్తువులు కొనడం జరుగుతుంది.

జనవాణి

3వ పేజీ కొరవ

యూనాదిరెడ్డి గడుసు రాజకీయవేత్త

ఎన్నికల సందర్భంగా పార్టీలు ప్రజలను ఆకట్టుకోను రకరకాల వాగ్దానాలు చేశాయి. తమిళనాడులో గెల్చిన కరుణానిధి అయితే రెండు రూపాయలకు కిలో బియ్యం, రైతులకు ఉచిత కరెంటు, ఇంటింటికీ కలర్ టీవి ఇస్తానన్నారు. ప్రమాణ స్వీకారం తర్వాత మాత్రం దశల వారీగా వాగ్దానాలు అమలు పరుస్తానంటున్నారు. బడ్జెట్‌ను సరించే రాష్ట్ర పాలన సాగించాలి. అదుపు లేని వాగ్దానాల వల్ల కొన్ని రాష్ట్రాలలోని ఖజానాలు దివాలా తీస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు దేవిడి ముందు నిలబడి అప్పు అడగాల్సి వస్తుంది. పనికిమాలిన వాగ్దానాల పైసే ప్రభుత్వాలు దృష్టి సారించడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. రాజకీయ పార్టీలు ఆచరణ సాధ్యం కాని హామీలు చేయకుండా ఎన్నికల కమిషన్ నియంత్రించాలి.

కల్లూరుపల్లి — *ఎ.రవీంద్రరెడ్డి*

యూనాదిరెడ్డి గడుసు రాజకీయవేత్త

కావలి స్థబ్ద రాజకీయాల్లో జి.సి.కొండయ్య ప్రభృతుల ప్రోత్సాహంతో 1970 ప్రాంతంలో అనూహ్యంగా రంగప్రవేశం చేసిన వ్యక్తి కలికి యానాదిరెడ్డి. అప్పటికే కావలి కాంగ్రెస్‌లో బలంగా నాటుకొని వున్న పాతకాపులు అయ్యపరెడ్డి, కొండపనాయుళ్లను తనదైన సంచలన శైలితో వెనక్కు నెట్టాడు. మూడు దశాబ్దాల పాటు కావలి రాజకీయాలను శాసించిన స్నీడు రాజకీయవేత్త కలికి యానాదిరెడ్డి. కలికి రాకతో కావలి వర్గ రాజకీయాలు బాగా చిక్కబడి వేడెక్కాయి. తన నియోజక వర్గంలో తనమాటే చెల్లుబాటు కావాలన్న నిరంకుశ మనస్తత్వం ఆయనది. చివరకు మంత్రులైనా తన పర్మిషన్ లేకుండా కావలిలో అడుగు పెడితే వారిని బాయ్‌కాట్ చేయడానికైనా వెనుకాడని మొండితనం ఆయన సొత్తు. ముఖ్యమంత్రులను సానుకూలం చేసుకోవడంలో, ఉన్నతాధికారులను మచ్చిక చేసుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. వర్గ రాజకీయాల్లో తనదే పైచేయి కావాలన్న ఆయన దురాగ్రహం కొన్ని గ్రామాల్లో హింసకు అవకాశమిచ్చింది. ప్రభుత్వ పరంగా రొటీన్‌గా జరిగే అభివృద్ధి కార్యక్రమాలు తప్పించి ఆయన పలుకుబడికి ధీటుగా కలకాలం గుర్తుండే ఏ ఒక్క పెద్ద పనీ ఆయన హయాంలో జరుగక పోవడం కావలి నియోజక వర్గ ప్రజలు చేసుకొన్న దురదృష్టం. రాజకీయాల్లో కొంత వివాదాస్పదుడైనా అవినీతి మచ్చుకైనా అంటని నిజాయితీ, జనంతో మమేకమయ్యే కలుపుగోలుతనం ఆయనకు వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించి పెట్టింది.

విశాఖపట్నం — *ఎం.రామమూర్తి*

సుందర రామదత్తు సంఘసేవ వెలకట్టలేనిది

నెల్లూరులోని యరగుడిపాటి, వెలగపూడి కుటుంబాలు దానధర్మాలు, సాహితీ సేవ, దైవభక్తి పరాయణతో ఎంతో సేవ చేశారు. వెలగపూడి కుటుంబీకుడు సుందర రామదత్తు ఇటీవల మరణించారు. ఆ రోజుల్లో సుందర రామదత్తును ప్రతి కలెక్టర్, ఎస్పీ గౌరవించేవారు. 1948లో ఆయన నెల్లూరు డిస్ట్రిక్ట్ ప్రిజినర్ ఎయిడ్ సంస్థను స్థాపించి జిల్లా గుంటలో వున్న ఖైదీలు, వారి పిల్లలకు చదువు, భృతి కలిగించిన వ్యక్తి. 1953 నెల్లూరు జిల్లా వ్యవసాయ పశు ప్రదర్శనను ఏర్పాటు చేసి అప్పటి రాష్ట్ర గవర్నర్ త్రివేదిని తన ఇంటికి ఆహ్వానించి ఆతిథ్యమిచ్చిన వ్యక్తి. రంగనాయకులపేటలోని రంగనాథస్వామి గాలిగోపురం పైన వున్న ఐదు కలశాలకు 1933లో బంగారుపూత వేయించారు. 1944లో రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఆయన కార్యదక్షతను చూసి బ్రిటీష్ వారు రిక్రూటింగ్ ఆఫీసర్ ఆఫ్ సోల్జర్స్‌గా నియమిస్తే గౌరవభృతి కూడా అందుకోలేదు. రాజకీయాల జోలికి పోకుండా నెల్లూరీయులకు ఎంతో సేవ చేసిన సుందర రామదత్తు సేవలు వెలకట్టలేనివి.

హైదరాబాద్ — *వై.భరద్వాజ*

కరపత్రాలు పంచుతున్న పోస్ట్‌మెన్‌లు

గతమెంతో ఘనకీర్తి గల్గిన పోస్టల్ శాఖ రాను రాను ప్రజలకు దూరమై పోతుంది. కొరియర్ సర్వీసుల సేవలతో ప్రజలు పోస్టల్ శాఖను మర్చిపోయారు. రెవెన్యూ, మిగతా స్టాంపుల కోసం మాత్రమే పోస్టాఫీసులకు వెళ్తున్నారు. రికరింగ్ డిపాజిట్లు స్వాహా చేసేవాళ్ల ఇక్కడ ఎక్కువయ్యారు. ఈ వారంలో పోస్ట్‌మెన్లు మోహన్‌రెడ్డి జ్యూయలర్స్ గోల్డ్ స్కీమ్ వివరాల కవర్లను చిరునామా లేకున్నా ఇంటింటికీ పంచారు. పంచిన కవర్ల మీద పోస్టల్ ముద్ర మాత్రం వుంది. చివరికి పోస్ట్‌మెన్లను వ్యాపార ప్రకటనలకు పాంప్లేట్లు పంచే బాయ్స్‌గా పోస్టల్ అధికారులు వినియోగించడం బాధాకరం.

నెల్లూరు — *పి.రామచంద్రరావు*

రోడ్డు గుంటలమయం

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట వినాయకుడి సెంటర్‌లో రోడ్డు గుంటలమయంగా వుంది. దీనివల్ల ఆటోల వాళ్లు, ముఖ్యంగా చెక్క రిక్షా కార్మికులు నరకాన్ని చవి చూస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా రెండేళ్ల వరకు రోడ్లు వేయమని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ రోడ్డును కనీసం గుంటలను పూడ్చి మరమ్మత్తులు చేయమని మనవి.

నెల్లూరు — *చెక్క రిక్షా కార్మికులు*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

సంవత్సరం పాటు వాయిదా వేయుటకు ఆంధ్ర యూనివర్శిటీ నిర్ణయించిందట. అంటే మూడేళ్ల డిగ్రీ కోర్సు వాయిదా పడిందన్నమాట. తిరుపతి విశ్వవిద్యాలయం గూడా ఆంధ్రను అనుసరిస్తుందని వూహిస్తున్నారు.

గురక పెడుతుంది

4వ పేజీ కొరవ

వురు అధికారులకు పార్టీలలో ఒక స్థాయిలోని నేతల పేర్లు కూడా తెలియవంటే వీరెంత బాగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా మావోయిస్టుల కార్యకలాపాలు, సంఘ విద్రోహ శక్తుల సంచారం వీరు పసిగట్టలేక పోతున్నారు. ఈ విధమైన పనితీరుతో వున్నా తమ సహజ ధోరణి లంచాలు సంపాదించడంలో వీరు ముందుంటున్నారు. స్వచ్ఛంద సేవాసంస్థల అవినీతి, ఇతరుల అక్రమాలపై కోరినంత లంచమివ్వకపోతే తప్పుడు సమాచారం; ఇస్తే అంతా ఓకే అని పైకి నివేదికలు పంపిస్తున్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల అవినీతి, అక్రమాలు గూర్చి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపడంలో ఇంటెలిజెన్స్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని రాష్ట్ర అధికారులు చీవాట్లు పెట్టినా వీరిలో మార్పు రాలేదు. ఇంటెలిజెన్స్ విభాగం పోలీస్ అధికారులకు కొన్నాళ్లు లూప్ లైన్‌లో పనిచేసేందుకు అవకాశమిస్తున్నందున, ఈ విభాగంలో పనిచేస్తూ రాజకీయ నాయకుల మెప్పు పొంది మంచి పోస్ట్ పొందాలన్న తలంపుతో ఇంటెలిజెన్స్ శాఖను డమ్మీ శాఖ చేస్తున్నారు. దీనివల్ల పలు ఉపద్రవాలు పోలీస్ శాఖ ఎదుర్కోక తప్పడం లేదు.

కార్పొరేషన్ వుద్యోగుల ఎల్ఐసి సొమ్ము స్వాహా

నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో పనిచేసే వుద్యోగులు తమకు తెలియకుండానే ఇబ్బందుల్లో చిక్కుకొన్నారు. పొరపాటున జరగరానిది ఏదైనా జరిగితే వారి కుటుంబాలు ఇబ్బందుల్లో పడిపోతాయి. కార్పొరేషన్ కార్యాలయంలో పనిచేసే 800 మంది వుద్యోగుల జీతాల నుంచి ఎల్ఐసి ప్రీమియం అయితే కట్ చేస్తున్నారు. కాని ఈ మొత్తాన్ని 2004 సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి కార్పొరేషన్, ఎల్ఐసికి జమ చేయడం లేదు. నెలసరి ఈ పద్దులో జమయ్యే లక్షలాది రూపాయలను కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంతో ఈ దుస్థితి దాపురించింది. ఈ మధ్య పదవీ విరమణ చేసిన వుద్యోగులు తమ ఎల్ఐసి మొత్తాలను పరిశీలించుకోను వెళ్లినపుడు ఈ విషయం బయటపడింది. ఈ వ్యవహారం మొత్తం కార్పొరేషన్ పాలకులు, అధికారులకు తెలిసినా పట్టీపట్టనట్లున్నారు. ఇంత దారుణ వంచనను వుద్యోగులను నిలదీయక ముందే పాలకులు స్పందించాల్సి వుంది.

తెలుగుగంగ బ్రాంచి కాలువల ద్వారా నీరు

తెలుగుగంగ బ్రాంచి కాలువల త్రవ్వకాలు సకాలంలో పూర్తి చేసి ఈ సంవత్సరం లక్షా 50వేల ఎకరాలకు సాగు నీరు అందించడానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.రవిచంద్ర ఆదేశించారు. 20తేది కలెక్టర్ బంగ్లాలో అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలుగుగంగ కాలువలకు సంబంధించి భూసేకరణను పూర్తి చేయడానికి ఏదైనా సమస్యలు ఎదురైతే వాటిని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. 712 ఎకరాలకు సర్వే పూర్తయ్యిందని అయితే సబ్ డివిజన్ స్కెచ్లు చేసి రికార్డులు అప్పగించడంలో జరిగిన ఆలస్యం పట్ల కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతి ఆదివారం 37 మంది సర్వేయర్లు కలెక్టర్ కార్యాలయంలో వుండి ఈ పనిని పూర్తి చేయాలన్నారు. ల్యాండ్ అక్విజిషన్, రైతులకు నష్ట పరిహారం మే నెలాఖరు లోపల చెల్లించాలన్నారు. నార్త్‌ఫీడర్ ఛానల్, కావలి కెనాల్, సౌత్ ఫీడర్ కాలువల పనులను అధికారులతో సమీక్షించారు.

నగదు బహుమతులు [illegible]

నెల్లూరు టౌన్ మున్సిపల్ స్కూళ్ళలో చదివి 2006 10th క్లాస్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి 10 మందికి Dr.M.వెంకటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ తరపున నగదు బహుమతులు ఇవ్వబడును. అర్హులైన వారు వారి పాఠశాల హెడ్మాస్టరు గారి ధృవపత్రం మరియు మార్కులిస్ట్ జెరాక్స్‌తో ఈ నెల 31 తేదిలోగా క్రింది అడ్రస్‌కు పంపాల్సిందిగా కోరడమైనది.

డా॥ముదాలా వెంకటేశ్వరరావు, సమతా నర్సింగ్ హోం, రంగనాయకులపేట, నెల్లూరు.

Cell: 98661 28479

నర్సింగ్ స్కూల్

4వ పేజీ కొరవ

డబ్బుతో కొనేస్తున్నారు. నెల్లూరు నర్సింగ్ స్కూళ్లు పేరుకే తప్ప విద్యా బోధన, క్రమ శిక్షణ వ్యవహారాల్లో మరీ ఘోరంగా వున్నాయి. జిల్లా కలెక్టర్ తీరిక చేసుకొని నర్సింగ్ స్కూళ్లను తనిఖీ చేస్తే ఇక్కడి స్థితి గతులు బాగుపడతాయి.

అమ్మతనం

4వ పేజీ కొరవ

జిల్లా ప్రధాన కార్యదర్శి నారు కృష్ణయ్య 'జమీన్‌రైతు'కు వివరణ పంపారు. తాను కోటీశ్వరుడ్ని కాదని, స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తూ కార్మిక నాయకుడిగా ఎదిగానని స్పష్టం చేశారు. స్వగ్రామంలో 3.50 ఎకరాల భూమి వుందని, దర్గామిట్టలోని ఇల్లు అమ్మి బాలాజీనగర్‌లో ఇల్లు కొన్నానని, పిల్లలను చదివించుకొనేందుకు ఆ ఇల్లు కూడా స్టేట్‌బ్యాంక్‌లో తనఖా పెట్టి వున్నట్లు వివరించారు.

ఇంత సలీసా

4వ పేజీ కొరవ

ఇంటి స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించింది. ఒక్కో ప్లాటు 33 అంకణాల విస్తీర్ణంలో వుండి డిటిపి అప్రూవల్ కూడా పొందింది. 16 ఏళ్లుగా ఈ ప్రాంతం పెద్దగా అభివృద్ధికి నోచుకోక పోవడం వల్ల కార్మికులెవరు ఇక్కడ ఇళ్లు కట్టుకోలేదు. దీంతో కల్లూరుపల్లి వాసుల కన్ను ఈ భూమిపై పడింది. సరిహద్దు రాళ్లు పీకేసి చక్కగా వ్యవసాయం చేయనారంభించారు. ఈ భూములకు చక్కటి నీటి వసతి వుండడంతో పంట కూడా బాగా పండింది. నిప్పో కార్మికులు ఎర్రజెండా నీడన వున్నారు. వీరి భూదురాక్రమణదారులు సైతం ఎర్రజెండా చేతపట్టి వున్నారు. కాబట్టి ఈ భూముల విముక్తి పంచాయతీ సిపిఎం కార్యాలయానికి చేరక తప్పేట్లు లేదు.

కడతేర్చింది

4వ పేజీ కొరవ

బంధం కొనసాగించాడు. ఈనెల 16తేది కుమారుడు హైదరాబాద్‌కు వెళ్లడంతో ఇంటికి వెళ్లి శ్యామలమ్మపై బలాత్కారానికి దిగిన వెంకయ్య వైఖరిని ఆమె తీవ్రంగా వ్యతిరేకించిందట. దీంతో అతను శ్యామలమ్మ చంపేయాలన్న నిర్ణయానికి వచ్చి మద్రాస్ బస్టాండ్ వద్ద గల పెట్రోల్ బంకు వద్ద రెండు లీటర్ల పెట్రోల్ తీసుకెళ్లి రూమ్‌లో పెట్టుకొన్నాడు. మద్యం సేవించి మళ్లీ శ్యామలమ్మ బలాత్కరించబోయాడు. ఆమె నిరాకరించడంతో ఇంట్లోనే ప్రక్క రూమ్‌లో వుండే వెంకయ్య రాత్రి రెండు గంటల సమయంలో శ్యామలమ్మ నిద్ర పోతుండిన రూమంతా పెట్రోల్ పోసి, ఆమె మీద పోస్తున్నపుడు నిద్ర మేల్కొంది. అగ్గిపెట్టె వెలిగించవద్దని ప్రాధేయపడ్డా వెంకయ్య హృదయం కరగక వెలిగించేశాడు. 90 శాతం శరీరం కాలిన శ్యామలమ్మను చెన్నై తీసుక వెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. తనను నిర్లక్ష్యం చేయడం వల్లే ఇంత ఘాతుకానికి పాల్పడ్డానని చెబుతున్న వెంకయ్య నెల్లూరు మహబూబ్‌ఖాన్ పార్కులో లైబ్రేరియన్‌గా పని చేస్తున్నాడు. పోలీసులు లాఠీలకు పని చెప్పక ముందే మొత్తం విషయాన్ని వెంకయ్య లిఖిత పూర్వకంగా వ్రాసివ్వడంతో వారు విషయం చదువుకొని మౌన ప్రేక్షకులయ్యారు.

బంగారం

9వ పేజీ కొరవ

చిత్రసీమలో ఒక్కొక్కరిదీ ఒక్కో నమ్మకం. మెగాస్టార్ చిరంజీవికి ఈ విషయంలో మినహాయింపు లేదు. ఒక్కసారి ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళితే... చిరుకు ఫ్లాప్‌లు, హిట్‌లు సమానంగా వుండేవి. 1986లో చిరంజీవి కెరీర్ నాలుగు హిట్‌లు, నాలుగు ఫ్లాప్‌లుగా సాగింది. కిరాతకుడు, కొండవీటిరాజా, మగధీరుడు, రాక్షసుడు చిత్రాలు హిట్స్. వేట, చంటబ్బాయి, ధైర్యవంతుడు ఫ్లాప్‌లు. అయితే పదేళ్లకు 1996లో చిరు కెరీర్ బ్లాంక్ అని చెప్ప వచ్చు. ఏ సినిమా రిలీజ్ కాలేదు. మళ్లీ పదేళ్లకు అంటే 2006లో చిరంజీవి జైచిరంజీవ ఫ్లాప్‌తో అలాంటిదే ఫేస్ చేశాడు. ప్రస్తుతం ఆయన ఆశలన్నీ స్టాలిన్ పైనే వున్నాయి. మరి స్టాలిన్ ఏం చేస్తాడో చూద్దాం.

తను

9వ పేజీ కొరవ

తమిళ చిత్రానికి సిద్ధమయ్యారు. అప్పటి నుంచి ఆయన సుడి తిరిగింది. వెంటనే నాలుగు చిత్రాల్లో ఆయన బిజీ కావడంతో ఈ ప్రాజెక్టును ప్రక్కన పెట్టేశాడు. ఇక మీరా, పృథ్వీలు పద్మకుమార్ నిర్మించే 'వాస్తవ్' అనే తమిళ చిత్రంలో చేస్తున్నారు. చిత్రమేమంటే మొదటి ప్రాజెక్టు మళ్లీ ముందుకు వచ్చింది. దీంతో లెనిన్ ఇద్దరినీ రమ్మని బతిమాలాడు. మీరా తనకు అసలు ఇప్పుడు కుదరదని చెప్పేసింది. మొదటి అవకాశాన్ని వక్కకు నెట్టిన రాజేందర్‌ను మీకు మోరల్ వాల్యూస్ లేవని పెద్ద ఉపన్యాసం దంచేసింది. ఈమె బాధ భరించలేక హీరోయిన్ కోసం వెతుకుతుండగా ఆయనకు గోపిక చిక్కింది. మొత్తం మీద మీరా ప్లేస్‌ను గోపిక దక్కించుకుంది. మరి గోపికతోనైనా సినిమా ముగుస్తుందో లేదో?

సినీ కూలీలు

9వ పేజీ కొరవ

విక్రమ్ ప్రస్తుతం 4కోట్లు తీసుకుంటున్నాడు. ఒకప్పుడు తెలుగులో హీరోగా ఆయనకు అవకాశాలు ఇవ్వలేదు మరి. ఆ తర్వాత స్థానం అజిత్‌ది. ఆయన పారితోషికం రెండు కోట్లు. గజిని ఫేం సూర్య 1.5కోట్లు తీసుకొంటున్నారు. మరి తెలుగు పరిశ్రమలోకి వచ్చేసరికి చిరంజీవి అందరికంటే ఎక్కువ తీసుకునే కేటగిరీలోకి వస్తారు. 7కోట్లు పారితోషికంగా తీసుకొంటారాయన. కానీ పద్మభూషణ్ బిరుదు తర్వాత స్టాలిన్ చిత్రానికి 8కోట్లుగా పారితోషికం పెరిగిందనేది తాజా సమాచారం. మరోపక్క నాగార్జున, వెంకటేష్, బాలకృష్ణల రేటు 4కోట్లుగా వుంది. ఒక్కడు చిత్రం సమయానికి 3కోట్లు తీసుకునే మహేష్‌బాబు పోకిరితో 4కోట్లకు వెళ్లాడు. ఇప్పుడిప్పుడే వస్తున్న ప్రభాస్ కోటి రూపాయలు. ఫ్లాప్‌లతో మెట్టుదిగిన ఎన్టీఆర్ 4కోట్ల నుంచి 3కోట్లకు చేరాడని ఫిల్మ్ నగర్‌లో ప్రచారం వుంది.



కావలిలోని సీర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ నేతృత్వంలో రజకులకు ఉచితంగా ఇస్త్రీ పెట్టెలు బహుకరిస్తున్న సంస్థ నిర్వాహకులు కె.రమాదేవి, కె.శరత్చంద్రబాబు.

నవ మల్లిక

9వ పేజీ కొరవ

వాడకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వరుడు. పబ్లిసిటీకి దూరంగా వుండే కృష్ణ నిశ్చితార్థాన్ని కూడా అంతే గప్‌చిప్‌గా ఇటీవలే పద్మాలయా స్టూడియోలో జరిపించేశారు. కృష్ణకు మహేష్‌బాబు, రమేష్ బాబులతో పాటు పద్మ, మంజుల, ప్రియదర్శిని ముగ్గురు కుమార్తెలు. విశ్వసనీయ సమాచారం మేరకు తన కుమార్తె వివాహాన్ని కృష్ణ చాలా సింపుల్‌గా కొద్దిపాటి వివిపిల సమక్షంలో చేస్తారని తెలిసింది.

పారితోషికం

9వ పేజీ కొరవ

మీడియా హౌస్‌లో ఆమె ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసింది. అందులో అందరి హీరోల గురించి చెబుతూ పవన్‌కళ్యాణ్ కూడా ఫేవరెట్ హీరో అని చెప్పిందట. కానీ తెల్లారాక కొన్ని పత్రికల్లో ఆ వార్తను చూసి ఖంగుతిందట. పవన్‌కళ్యాణ్ అంటే ఎవరు ఇష్టపడరని పత్రికల్లో ఆ వార్త అచ్చయ్యింది. దీంతో చిందులెత్తి అటువంటి వార్తలు రాసే ఎల్లో జర్నలిజం అసలు జర్నలిజమే కాదు. అవి పత్రికలే కావని రసాభాస చేసింది. ఆమె చేసిన వ్యాఖ్యపై తమిళనాడులో హీరోల ఫ్యాన్సంతా రియాక్ట్ అయ్యేసరికి నేనలా అనలేదు. వాళ్లే అలా రాశారు అని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ప్రెస్ అంటే ఎంత బాధ్యతతో మెలగాలో నాకు తెలుసు. కానీ వారు అలా చేస్తారని అనుకోలేదని చెబుతూ... ఇక నుంచి నేను రికార్డర్ వుండే ఇంటర్వ్యూలు మాత్రమే ఇస్తానని తీర్మానించుకుంది.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

తన భార్యకు విడాకులిచ్చి ఆమెను పెళ్లి చేసుకో నిశ్చయిస్తాడు. రంభ ప్రేమ మోసంతో కూడిందని, కేవలం డబ్బు కోసం ప్రేమిస్తున్నదని రాజబాబు చివరన తెలుసుకుంటాడు. లావుగా వున్న తన భార్యలో వున్న పవిత్ర ప్రేమానురాగాలను అర్థం చేసుకుంటాడు. శారీరక సౌందర్యం కన్నా, ఆత్మ సౌందర్యమే మిన్న అని తెలుసుకుంటాడు. తన భార్యతో ఆనందంగా కాపురం చేస్తాడు.

"అందమైన భార్యలు అందరికీ దొరుకుతారు. కాని భర్తను అర్థం చేసుకునే భార్యలు కొందరికే దొరుకుతారు. భార్యాభర్తల మధ్య వుండవలసింది ఆప్యాయతానురాగాలే కాని లావు సన్నాలు కాదు" చివరన ఈ సందేశాన్ని అందిస్తుంది చిత్రం.

ఇవివి కుమారుడు నరేష్ అన్ని సన్నివేశాల్లోను గొప్పగా నటించాడు. చక్కని హావభావాలు ముఖంలో ప్రదర్శించాడు. గీతాసింగ్ నటన పాత్రకు బలం కూర్చింది. మధుశాలిని కూడా మంచి నటన చూపింది. ఇవివి రూపొందించిన ఈ కామెడీ చిత్రం బాగా కితకితలు పెట్టి కడుపుబ్బా నవ్వించి విజయం సాధించింది.

ఉత్తరక్రియలు



పెనుబాక రమణమ్మ గారు

మా తల్లిగారు
పెనుబాక రమణమ్మ గారు
తేది 20.05.2006 శనివారం
రాత్రి గం॥8.15ని॥లకు
స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని
ప్రార్థిస్తూ...
అశ్రునయనాలతో...

కుమారుడు
పెనుబాక గంగాధరరెడ్డి
అడ్వకేట్,
23/826/1, రమేష్‌రెడ్డినగర్,
నెల్లూరు-3. ఫోన్: 0861-2334700

తేది 1-6-2006 గురువారం ఉ॥ 10గంటలకు నెల్లూరు, రమేష్‌రెడ్డినగర్ నందు గల మా స్వగృహమున ఉత్తరక్రియలు జరుగును.



రాజశేఖరుని సంకల్ప బలంతో సంగం బ్యారేజి కల సాకారం!

పెన్నా డెల్టా ఆధునీకరణ

సంగం బ్యారేజి పనులకు శ్రీకారం చుట్టి


ఏడు నియోజకవర్గాల ప్రజలు మీకు ఋణగ్రస్తులయ్యేలా చేశారు.

సస్యశ్యామల చరిత్రలో... భగీరథుడు... కాటన్ దొర

డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గార్ల పేర్లు

సువర్ణాక్షర లిఖితం

సంగం వస్తున్న మీకు సాదర స్వాగతం!



పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

శాసనసభ్యులు, కోవూరు

బహిరంగ సభ

తేది 28.05.2006 ఉదయం 11-00 గం॥లకు సంగం నందు బహిరంగ సభ జరుగును. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు వేలాదిగా పాల్గొని సభను జయప్రదం చేయవలసినదిగా ప్రార్థన.



సంస్మరణ

మాకు అత్యంత ప్రియతములు, మా అభ్యున్నతికి కారకులు

బంధు జనప్రియులు, సమతావాది

పూండ్ల చెంచురెడ్డి గారు

పరమపదించి 27.5.2006 తేదికి

18 సంవత్సరాలు నిండుతాయి.

ఈ సందర్భంలో వారిని సంస్మరించుకొంటూ..

భార్య **పూండ్ల కామేశ్వరమ్మ**

కుమారులు - కోడళ్లు

డా॥ పూండ్ల శ్రీనివాసులురెడ్డి - పూండ్ల దేవసేన

పూండ్ల వెంకురెడ్డి - పూండ్ల అరుణ

మనుమలు... మనుమరాండ్రు

సరిత, సతీష్, వినీల, షాలిని

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.